
# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

2 ఇస్రోకి 'వంద'నం ..నేడు జీఎస్ఎల్వీ ఎఫ్ 15 ప్రయోగం


అనంతపురము | సంపుటి:02 | సంచిక:147 | బుధవారం | జనవరి 29, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Ananthapuramu, Eluru, Kakinada, Kadapa, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana


# స్టెప్పులేసి .. పప్పులో కాలేసి..



-భలే స్టెప్పులేసిన కలెక్టర్ బాలాజీ..
-డాన్స్ ఇరగదీసాడు..కానీ పరువే తీసాడు..
-ఆయనకు అప్పుడే పూర్తి స్వాతంత్ర్య మొచ్చిందేమో..
-సమాచార శాఖను సైలెంట్ చేశారు..
మీడియాకు ముసుగేసారు..
-మాంచి ఊపులో మునిగి పోయారు..
-ఇదంతా మామూలే అనుకున్నాడు..
-ఐఏఎస్ కే మచ్చ తెచ్చేలా చేసాడు..
-యువరక్తం ఎగిసి పడింది....పాటలతో పరవసించి పోయాడు..
-ఇదేమి పరువు తక్కువ పనేమీ కాక పోయినా..
-ఆ ప్రాంతం ..ఆ సందర్భం... అసందర్భం..
-అయ్యా ఐఏఎస్ గారు అలా

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

ఆయనకు ఆనందమొచ్చింది.. అందుకు ఆహ్లాదకరమైన వాతావరణం దొరికింది. అందుకు మంచిగా మ్యూజిక్ ఏర్పాటు చేసుకుని అద్భుతమైన పాటకు స్టెప్పులు వేశారు ఆపై పప్పులో కాలు వేసినట్లయింది. అయితే ఇలా సంగీతాన్ని పాటలను ఆస్వాదించడం ఆయనకున్న స్వేచ్ఛ.కానీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉంటూ దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడే వృత్తిలో ఉండి దేశానికి స్వాతంత్ర్యను పూర్తిగా సిద్ధించి న రోజైన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సరదా పాటలతో స్టెప్పులేసి మెప్పులు పొందాలనుకోవడం ఒక జిల్లా సర్వోన్నతాధికారికి సరైనది కాదనేది సీనియర్ సివిల్ సర్వీసెస్ అధికారుల అభిప్రాయం.

ఇక్కడ యువకుడు ఉత్సహవంతుడు అయిన కృష్ణా జిల్లా కలెక్టర్ నిన్న జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సాయంత్రం యేట్ హోమ్ లో వేసిన స్టెప్పులు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుంటే అయ్యో అని ముక్కున వేలేసుకుంటున్నారు.

ఇక్కడ ఆయన వేసిన స్టెప్పులు అసభ్యంగా లేకపోయిన ఆయన స్టెప్పులు వేసిన సందర్భం అసందర్భం కాబట్టి అదికూడా బాధ్యత యుతమైన పదవిలో ఉండి ఒక జిల్లా సర్వోన్నతాధికారి అయి సర్వం తెలిసిన వాడై కూడా ఇలా స్టెప్పులు వేయడం అనేది సరైన పద్ధతి కాదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకేనేమో భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన పిదప రాజకేయ అధికారులు విధానాలు చూసి అలసి పోయిన ప్రజలు ఒకనాటి ఆంగ్లేయల పాలన గుర్తుచేసుకుంటారని ఆనాడే చక్రవర్తి రాజగోపాలాచారి చెప్పినది.

ఏల మరిచితిరి..
-ఆనందం చూసుకుని అభాసుపాలు అవుతున్నారే..
-సర్వము తెలిసి సమస్యలు తెచ్చుకున్నట్లే గా..
-ఓ సర్వోన్నతాధికారి ఏల మీకీ సమస్య..
-సోషల్ మీడియా సుడిగుండంలో చిక్కారు..
-చివరికి మీ చిత్తమునకు చికాకులు తప్పలేదే..
-కలెక్టర్ గారు చేసిన తప్పేమిటీ...

మిగతా 2లో

# పెట్టుబడులపై కొంతమంది దుష్ప్రచారం

-దావోస్ పర్యటన ద్వారా భారీ ఒప్పందాలు కుదిరాయి
-ప్రభుత్వంపై నమ్మకం ఉంచి భారీ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నారు
-దావోస్ ద్వారా రూ.1.80 లక్షల పెట్టుబడులు వచ్చాయి
-దావోస్ పర్యటనపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి



ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

హైదరాబాద్‌లో పెట్టుబడులు, వ్యాపారాలపై కొంతమంది దుష్ప్రచారం చేశారని, కానీ దావోస్ పర్యటన ద్వారా భారీ ఒప్పందాలు రావడంతో వారి ప్రచారం పటాపంచలైందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడుతూ... ఈ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి అంతర్జాతీయ సంస్థలు భారీగా పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు.అంతర్జాతీయ సంస్థలను హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకు దావోస్ వెళ్లామన్నారు.

ప్రపంచ ఆర్థిక సదస్సులో భారీగా పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకున్నామన్నారు. దావోస్ ద్వారా దాదాపు రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకు ఆకర్షించామన్నారు. హైదరాబాద్‌లో పెట్టుబ డులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయాలని కొందరు కుట్రలు పన్నుతున్నారని సీఎం ఆరోపించారు.దావోస్‌లో రాష్ట్రానికి పెట్టుబడుల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ రెడ్డి సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ప్రపంచ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. 2004-2014 వరకు అప్పుడు తీసుకున్న నిర్ణయాల మేరకు పెట్టుబడులు వచ్చాయన్నారు. నాడు ప్రధాని పీవీ సరళీకృత ఆర్థిక విధానాలు తీసుకు వచ్చారు.. ప్రపంచానికి ఒక బలమైన విశ్వాసాన్ని కాంగ్రెస్ నాయకత్వం చూపిందని తెలిపారు. రాజకీయ పరమైన విధానాలను విభేదించినా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉపేక్షించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ప్రయోజనం చేకూర్చే నిర్ణయాలు తీసుకుంటే మరింత స్పష్టతతో ముందుకు వెళ్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

మిగతా 2లో




# సంపద సృష్టి లేదు .. సంపెంగ పువ్వూ లేదు

-పథకాల అమలుపై చంద్రబాబు చేసిన ప్రకటనపై మాజీ మంత్రి కౌంటర్
-జగన్ మీద తోసేసి చంద్రబాబు, లోకేశ్ చేతులు ఎత్తేశారంటూ ఎద్దేవా
-హామీలు గాలికి వదిలేశారని అంబటి రాంబాబు విమర్శ

ప్రజాభూమిప్రతినిధి,గుంటూరు:

పథకాల అమలుపై సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనపై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఎద్దేవా చేశారు. "సంపద సృష్టి లేదు.. సంపెంగ పువ్వా లేదు. జగన్ మీద తోసేసి చంద్రబాబు, లోకేశ్ చేతులు ఎత్తేశారు. హామీలు గాలికి వదిలేశారు. గోవిందా.. గోవిందా!" అని కౌంటర్ ఇచ్చారు. ఇక అప్పుల పేరుతో చంద్రబాబు పథకాలు అమలు చేయడం లేదని అంబటి నిన్న విమర్శించిన విషయం తెలిసిందే. కాగా, ఏపీ ఆర్థిక పరిస్థితి బిహార్ కంటే దిగజారిందంటూ పథకాల అమలుపై చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. విశాఖ ఉక్కు, అమరావతి, పోలవరం కోసం కేంద్రం ఇచ్చిన నిధులను మళ్లించలేమని వెల్లడించారు. దబ్బులు ఉంటే పథకాల అమలుకు క్షణం కూడా ఆలోచించనని, ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఇవన్నీ వెల్లడిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితి పుంజుకోగానే తల్లికి వందనం (ఒక్కో విద్యార్థికి రూ.15వేలు), అన్నదాత సుఖీభవ (రైతుకు రూ.20వేలు) పథకాలు ఇస్తామని తెలిపారు.

# జూన్‌లోపు అన్ని నామినేటెడ్ పదవుల భర్తీ



-పార్టీ ముఖ్య నాయకులతో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్
- పార్టీలో సుదీర్ఘకాలంగా పని చేస్తున్న వారిని ప్రోత్సహించాలన్న సీఎం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

జూన్‌లోపు ప్రభుత్వంలో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇతర పార్టీల నుంచి నిన్న మొన్న వచ్చి చేరిన వారి కంటే ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పని చేసిన వారిని నేతలు ప్రోత్సహించాలన్నారు. మొదటి నుంచి పార్టీని నమ్మకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదేనని తేల్చిచెప్పారు. 214 మార్కెట్ కమిటీలు, 1100 ట్రస్ట్ బోర్డులు ఉన్నాయని, రానున్న రోజుల్లో ఈ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. పదవి పొందినవాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తామన్న చంద్రబాబు, దాని ఆధారంగా మళ్లీ నిర్ణయాలు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయని వివరించారు.

**పార్టీని నమ్ముకున్న వారికే పదవులు:** వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో పదవి ఆశిస్తున్న వాళ్లు క్యూబ్స్ (క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్) విభాగాల్లో సభ్యులుగా ఉండాలన్నారు. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని వెల్లడించారు. తెలుగుదేశం ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పార్టీ ఇంఛార్జిలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ వ్యవహారాలు, నేతల పనితీరు వంటి అంశాలపై ఇందులో చర్చించారు. క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ లో సభ్యులుగా ఉంటేనే నామినేటెడ్ పదవులకు సిఫారసులు చేయాలని నేతలకు సూచించారు. ప్రభుత్వ పని తీరును నిరంతరం పర్యవేక్షించుకుంటూ, మెరుగుపరుచుకుంటూ పని చేయాలని దిశానిర్దేశం చేశారు. 2029లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలని తేల్చిచెప్పారు.

మిగతా 2లో

# జిల్లాకో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్



-ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఏపీ డీజీపీ ద్వారకా తిరుమల రావు వెల్లడి
-రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్నాయని వివరణ
-చిన్నపిల్లలు, వృద్ధులపై లైంగిక దాడులు సిగ్గుపడాల్సిన విషయమన్న డీజీపీ

2



# చంద్రబాబు కేసులను సీబీఐకి బదిలీ చేయాలన్న పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఉన్న సీఐడీ కేసులను సీబీఐకి బదిలీ చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఏడు కేసులు సీబీఐకి బదిలీ చేయాలంటూ హైకోర్టు న్యాయవాది బి.బాలయ్య ఈ పిటిషన్ దాఖలు చేశారు.

మిగతా 2లో



# 31 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాలు

న్యూఢిల్లీ : జనవరి 31 నుంచి పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈసారి రెండు విడతలుగా పార్లమెంటు సమావేశాలు జరగనున్నాయని తాజాగా మంగళవారం విడుదల చేసిన పార్లమెంటరీ బులెటెన్ పేర్కొంది. ఈ నెల 31 నుంచి ప్రారంభమై.. ఫిబ్రవరి 13వ తేదీన మొదటి దశ పార్లమెంటు సమావేశాలు ముగియనున్నాయి. రెండో దశలో మార్చి 10వ తేదీన మొదలై.. ఏప్రిల్ 4 వరకు జరగనున్నాయి. జనవరి 31వ తేదీన రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఉభయసభలనుద్దేశించి ప్రసంగించనున్నారు. ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ఆర్థికశాఖామంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

మిగతా 2లో

# మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు బెయిల్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు గుంటూరు జిల్లా నాలుగో అదనపు కోర్టులో ఊరట దక్కింది. రూ.10వేల పూచీకత్తుతో న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం వెలగపూడిలో 2020 డిసెంబర్ 27న జరిగిన మరియమ్మ హత్య కేసులో సురేష్ నిందితుడిగా ఉన్నారు. దీంతో ఆయన్ను పోలీసులు అరెస్ట్ చేయగా, ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న విషయం తెలిసిందే.



ప్రజాభూమి

## ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీకి కోర్టులో ఊరట



న్యూఢిల్లీ:ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీకి ఊరట లభించింది. బీజేపీ దాఖలు చేసిన పరువు నష్టం పిటిషన్‌ను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కొట్టివేసింది. గత లోక్ సభ ఎన్నికలకు ముందు బీజేపీపై అతిశీ తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీలో చేరకుంటే ఈడీ ఆప్ నేతలను అరెస్ట్ చేస్తుందని కాషాయ పార్టీకి చెందిన కొందరు నాయకులు బెదిరించారని ఆమె ఆరోపించారు.ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేత ప్రవీణ్ శంకర్ కపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రవీణ్ శంకర్ కపూర్ ఆమెపై కోర్టులో పరువు నష్టం పిటిషన్ కూడా దాఖలు చేశారు.ఈ కేసుపై రౌస్ అవెన్యూ కోర్టు తాజాగా విచారణ చేపట్టింది. విచారణ జరిపిన న్యాయస్థానం అతిశీ ఒక వ్యక్తిని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదని, పార్టీని ఉద్దేశించి చేశారని పేర్కొంటూ పరువు నష్టం పిటిషన్‌ను కొట్టి వేసింది. కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో అతిశీకి కోర్టులో ఊరట లభించింది.

## స్టెప్పులేసి ...పప్పులో కాలేసి..

మొదటిపేజీ తరువాయి

ఇందుకేనేమో అన్నది ఈనాటి ఈ అధికారులు తీరు చూసి అవగతం అవుతుందనేది దేశానికి స్వాతంత్ర్యం పూర్తి స్థాయిలో సిద్ధించనదన్న కనీస అవగాహన లేకుండా దేశ అత్యున్నత స్థాయిలో సివిల్ సర్వీసెస్ ఉంటూ దేశం పట్ల గౌరవం లేదా లేక యువరక్తం ఉరకలై పారి ఎవరూ ఏమీ చేయలేరని భావించి బుజ్జమ్మా అంటూ భలే స్టెప్పులు వేసి భళే భలే అని బోలెడు చప్పట్లు కొట్టించు కున్నాడా అన్నది అర్థం కావడం లేదు. అయితే ఇక్కడ మీడియాకు అనుమతి లేదు..సమాచార శాఖను పూర్తిగా నియంత్రణ చేసి అక్కడ జరిగే తతంగం ఎక్కడా కూడా బైటికి రాకుండా చూసుకున్నట్లు అనుకున్నారు అయితే ఆ డాన్సులు ఆయన ఆనందం లో వేసిన చిందులు చక్కగా వీడియో క్లిప్పింగ్స్ సోషియల్ మీడియా లో చక్కర్లు కొడుతున్నాయి.దీంతో ఆయన పై కామెంట్స్ విపరీతంగా వచ్చిపడుతున్నాయి. మరి ప్రభుత్వం ఏ విదంగా స్పందిస్తుందో చూడాలి మరి.

## జూన్‌లోపు అన్ని నామినేటెడ్ పదవుల భర్తీ

మొదటిపేజీ తరువాయి

సభ్యత్వ నమోదులో బాగా పనిచేసిన వారిని పదవులు: 7 నెలల కాలంలో ఎన్నో పథకాలు, కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపట్టామన్న చంద్రబాబు, ఈ విషయాలను నిరంతరం ప్రజలకు వివరించాలని స్పష్టం చేశారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన పథకాలన్నీ అమలు చేస్తామని, విషయంలో వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టాలని నేతలకు సూచించారు. టీడీపీ సభ్యత్వ నమోదులో బాగా చేసిన వారికి పదవుల్లో ప్రోత్సాహం ఇస్తామన్నారు.

## చంద్రబాబు కేసులను సీబీఐకి బదిలీ చేయాలన్న పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు

మొదటిపేజీ తరువాయి

దీనిపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ క్రమంలో ఇది పూర్తిస్థాయిలో తప్పుడు పిటిషన్ అని జస్టిస్ బేలా త్రివేది నేతృత్వంలోని ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. పిటిషన్‌కు సంబంధించి ఒక్క మాట మాట్లాడినా భారీగా జరిమానా విధిస్తామని జస్టిస్ బేలా త్రివేది హెచ్చరించారు. బాలయ్య తరఫున వాదనలు వినిపించడానికి సీనియర్ న్యాయవాది మణీందర్ సింగ్ సిద్ధమయ్యారు ఇలాంటి పిటిషన్లను కూడా మీరు వాదిస్తారా అని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి కేసుల్లో కూడా మీలాంటి సీనియర్లు హాజరవుతారని అసలు ఊహించలేదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఒక్క మాట కూడా మాట్లాడొద్దంటూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది.

## 31 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాలు

మొదటిపేజీ తరువాయి

పార్లమెంటు సమావేశాలకు ఒకరోజు ముందు జనవరి 30వ తేదీన ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖా మంత్రి కిరణ్ రిజుజు మీడియాకు వెల్లడించారు. రాబోయే సమావేశాల్లో సభలను సజావుగా నిర్వహించేందుకు ప్రతిపక్షనేతలు సహకరించాలని ఆయన సందర్భంగా విజ్ఞప్తి చేశారు. గత రెండు సెషన్‌లలో గందరగోళం నెలకొంది. పార్లమెంటు ప్రతిపక్ష దెబ్బతిన్నది. ఈ సమావేశాల్లోనైనా ప్రతిపక్ష నేతలు, ఇతర ఎంపీలు చర్చల్లో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షం సహకరిస్తేనే పార్లమెంటు పార్లమెంటు పనిచేయడంతోపాటు చర్చలు జరుగుతాయన్నారు.

## పెట్టుబడులపై కొంతమంది దుష్ప్రచారం

మొదటిపేజీ తరువాయి

పెట్టుబడి దారులకు వేగంగా భూములు అనుమతులు ఇస్తున్నాం.. ఉద్యోగావకాశాలు పెంచాలని తమ ఆకాంక్ష అని సీఎం పేర్కొన్నారు.తెలంగాణకు దిగ్గజ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారు.. వారికి కావలసిన భూములు, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ భవిష్యత్‌లో అత్యంత ఆదాయం కలిగిన రాష్ట్రంగా ఉండాలన్నారు. వన్ ట్రిలియన్ ఏకానమీ కలిగి.. దేశంలో తెలంగాణ నంబర్ వన్ గా1 నిలిచిందని సీఎం పేర్కొన్నారు. సింగపూ ర్‌లో 10వ తరగతి చదివిన తర్వాత విద్యార్థులను సాంకేతిక నైపుణ్యంలో నిష్ణాతులైన వారిగా రూపొందిస్తుంది.. ఆ సంస్థతో కూడా ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ-సింగపూర్ ప్రభుత్వాలు కలిసి పని చేయాలని నిర్ణయించామని సీఎం వెల్లడించారు.తాము దావోస్ వెళ్ళింది పెట్టుబడులు తీసుకురావడానికేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విదేశీ సంస్థలు మన దగ్గర సొమ్ము పెడతా అని వచ్చారన్నారు. ఈ ఫార్ములాలో ఇక్కడ సొమ్ము విదేశాలకు పంపారు.. పెట్టుబడి పెట్టుకున్నారు.. ప్రజల సొమ్ము కొల్లగొట్టి విదేశాల్లో పెట్టుబడులు పెట్టారని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఏ సంస్థలు పెట్టుబడి పెట్టాయో వివరాలు ఇస్తానని అన్నారు. తాము కంపెనీల కార్యాలయాలకు వెళ్లలేదు.. కంపెనీలు తమ ఆఫీస్‌కి వచ్చి ఒప్పందం కుదుర్చుకున్నారని సీఎం తెలిపారు. తాము ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీల జాబితా ఇస్తామని పేర్కొన్నారు. కంపెనీలతో చెక్ చేసుకోండి.. పెట్టుబడులు స్వాగతించక పోయినా అక్కసు ఎందుకని ప్రతిపక్షాలను దుయ్యబట్టారు.



## ఎల్.ఓ.సిలు అందచేత

ఎన్టీఆర్ జిల్లా,ప్రజాభూమి ప్రతినిధి, జి. కొండూరు

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మంగళవారం మైలవరం నియోజకవర్గంలో 5 గురికి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి) కింద 4.97 లక్షల రూపాయలు మంజూరవ్వడంతో..విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో ఈ సాయాన్ని ఎల్.ఓ.సిల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. వీటితోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సందేశ పత్రాలను కూడా లబ్ధిదారులకు అందజేశారు.లబ్ధిదారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి కోలుకున్న విధానం గురించి ఆరా తీశారు.ఈ సందర్భంగానే లబ్ధిదారులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి,రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు కి అలాగే ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్

ప్రజాభూమిప్రతినిధి,శ్రీకాకుళం :

ఆంధ్రప్రదేశ్ లో రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్నాయని డీజీపీ ద్వారకా తిరుమలరావు చెప్పారు. వీటిని అరికట్టడానికి జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు ఆయన శ్రీకాకుళంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ ను నియంత్రించేందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్ పెట్టాలని భావిస్తున్నట్లు చెప్పారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించి తద్వారా నేరస్థుల బారిన పడకుండా జాగ్రత్తపడేలా చూస్తున్నామని వివరించారు. ఇటీవల చిన్నపిల్లలపై, వృద్ధులపై లైంగిక దాడులు పెరుగుతున్నాయని, ఇది సభ్య సమాజం సిగ్గుపడాల్సిన విషయమని డీజీపీ అన్నారు.

గంజాయి నివారణకు ఈగల్..

రాష్ట్రంలో గంజాయి ఎక్కడ పట్టుబడినా మూలాలు మాత్రం ఉత్తరాంధ్రలోనే ఉంటున్నాయని డీజీపీ చెప్పారు. గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా ఈగల్ సంస్థను ఏర్పాటుచేసి ఎక్కడికక్కడ నియంత్రిస్తున్నట్లు వివరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై పోలీసులు పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం కూడా గంజాయి నిర్మూలన కోసం క్యాబినెట్ మంత్రులతో కమిటీని ఏర్పాటు చేసిందని డీజీపీ గుర్తుచేశారు.

నేరాల కట్టడికి సీసీ కెమెరాలు..

టెక్నాలజీ సాయంతో నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన బ్లాక్ స్పాట్ లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని డీజీపీ తెలిపారు. ఎక్కడ ఎలాంటి నేరం జరిగినా ఏదో ఒక కెమెరాలో రికార్డయ్యేలా సీసీ కెమెరాలను అమర్చుతున్నామని చెప్పారు. మార్చి 1 నాటికి మొత్తం లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకుని ఆ దిశగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం దాతలు, ప్రజల సహకారం తీసుకుంటున్నట్లు చెప్పారు.

## ఇస్రోకి 'వంద'నం
## నేడు జీఎస్ఎల్‌వీ ఎఫ్ 15 ప్రయోగం

**-ఇస్రో సర్వం సిద్ధం**
**-జీఎస్ఎల్‌వీ ఎఫ్ 15 ప్రయోగానికి కౌంట్ డౌన్ షురూ**
**-నింగిలోకి ఎన్వీఎస్ 02 శాటిలైట్**
**-భూమి, ఆకాశం, నీటిపై ప్రయాణాలకు జీపీఎస్‌గా సేవలు**

ప్రజాభూమిప్రతినిధి,శ్రీహరికోట

బుధవారం వందో రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది ఇస్రో. దీనికి కౌంట్ డౌన్ మొదలైంది. ఈ నెల 29న ఉదయం 6 గంటల 23 నిమిషాలకు జీఎస్ఎల్ వీ ఎఫ్ 15 రాకెట్ నింగిలోకి వెళ్లనుంది. జీఎస్ఎల్‌వీ-ఎఫ్15 రాకెట్‌ను నింగిలోకి పంపేందుకు ఇస్రో అంతా సిద్ధం చేసింది.ఈ సారి నింగిలోకి ఎన్వీఎస్ 02 శాటిలైట్ వెళ్లనుంది. ఇది నావిక్ రెండో సిరీస్‌కి సంబంధించినది. ఇది ఇచ్చే సమాచారం.. మ్యాప్‌లకు బాగా ఉపయోగపడుతుంది. భూమి, ఆకాశం, నీటిపై ప్రయాణాలకు ఈ శాటిలైట్ దారి చూపిస్తుంది. ఇది మొత్తం 2,250 కేజీల బరువు ఉన్న శాటిలైట్. ఇది భూ కక్ష్యా మార్గంలోకి వెళ్లాక.. జీపీఎస్ సేవల్ని అందిస్తుంది.

తొలి రోజుల్లో సంవత్సరానికి ఒక ప్రయోగాన్ని నిర్వహించడం కూడా ఇస్రోకు గగనంగా ఉండేది. తర్వాత ఏటా 4 నుంచి పది ప్రయోగాలు చేపట్టే స్థాయికి ఎదిగింది. రాబోయే రోజుల్లో ఈ సంఖ్యను 15కు పెంచేలా షార్‌లో మౌలిక వసతులు ఏర్పాటవుతున్నాయి. ఇందుకు సంబంధించి ఇప్పటికే వీటిల్లో 80 శాతం పనులు పూర్తయ్యాయి.ఇటీవలే ఇస్రో నూతన సంవత్సర ప్రారంభంలోనే మరో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇటీవల నింగిలోకి పంపించిన రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానించింది. ఈమేరకు స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయినట్లు ప్రకటించింది. ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది.

గత డిసెంబర్ 30న సతీశ్ ధవన్ స్పేస్‌సెంటర్ (షార్)లో నుంచి పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్-సీ60 (పీఎస్ఎల్‌వీ)లో జంట ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపింది. ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్‌వీ బయల్దేరిన 15.09 నిమిషాలకు స్పేడెక్స్-1బి, 15.12 నిమిషాలకు స్పేడెక్స్-1ఎ రాకెట్ నుంచి విడిపోయాయి. ఆ తర్వాత వీటి డాకింగ్ కోసం మూడుసార్లు ప్రయత్నించింది. కానీ పలు కారణాల వల్ల ఇది వాయిదా పడుతూ వచ్చింది. చివరకు జనవరి 16న (గురువారం) వీటి అనుసంధాన ప్రక్రియను చేపట్టారు. ఈ నేపథ్యంలోనే రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 15 మీటర్ల నుంచి 3 మీటర్లకు తీసుకొచ్చారు. అక్కడ ఉపగ్రహాలను హోల్డ్ చేసి డాకింగ్‌ను మొదలుపెట్టారు. ఇది విజయవంతమైనట్లు ఇస్రో తమ పోస్ట్‌లో రాసుకొచ్చింది. ఇప్పటివరకు చైనా, రష్యా, అమెరికా మాత్రమే అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేస్తున్నాయి. తాజా ప్రయోగంతో ఈతరహా సాంకేతికతలో భారత్ కూడా వాటి సరసన చేరింది.




## గోవిందపురం పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ

ప్రజాభూమి పలాస:

వజ్రపుకొత్తూరు మండలంలోని గోవిందపురం గ్రామ పంచాయతీలో నిధులు దుర్వినియోగంపై డీఎల్‌పీవో మంగళవారం విచారణ చేపట్టారు. ఎటువంటి పనులు చేపట్టకుండనే పంచాయతీ నిధులు దాదాపు 32 లక్షల రూపాయల నిధులు సర్పంచ్ దుర్వినియోగం చేసినట్లు ఆరోపిస్తూ గ్రామానికి చెందిన మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ గత పరిష్కార వేదికలో ఫిర్యాదుచేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డీఎల్‌పీవో మంగళవారం పంచాయతి కార్యాలయాన్ని వచ్చి వివిధ రికార్డులు పరిశీలించి, విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన తగు చర్యలు చేపడుతామని డీఎల్‌పీవో గోపిబాల తెలియజేశారు.

అభియోగాలు:

గ్రామ పంచాయతీలో 2021 నుండి నేటివరకు నిధులు 32 లక్షల సాధారణ, కేంద్ర ఆర్థిక నిధులు దారి మళ్లింపు వారి సొంత ఖాతాలోకి జమ. 2021-2024 ఆర్థిక సంవత్సరంలో ఎటువంటి పంచాయతీ తీర్మానం లేకుండా సొంత ఖాతాలకు నిధులు మళ్ళించి సొంతానికి వాడుకున్నారు.పారిశుద్ధ కార్మికుల ( క్లాప్ మిత్ర ) యొక్క గౌరవ వేతనం కార్మికుడి ఖాతాలోకి వెయ్యకుండా సర్పంచ్ సొంత ఖాతాలోకి మళ్లించారు.2021 - 2024 ఆర్థిక సంవత్సరంలో దుర్వినియోగం అయిన నిధులు కూడా పూర్తిస్థాయి విచారణ చేయమని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు , ఉపసర్పంచ్ గుంట సత్యం, విఘ్నేష్, వార్డు నెంబరు గొర్లే గణేష్, పాలిన నాగేశ్వరరావు, గజ్జల సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



## సూర్య ఘర్'తో ప్రతి ఇంటికీ ఆర్థిక స్వావలంబన

సౌర శక్తిని సద్వినియోగం చేసుకుందాం!
ప్రతి కుటుంబం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి!
మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత!

ఎన్టీఆర్ జిల్లా, ప్రజాభూమి, బి నాగేశ్వరరావు,జి.కొండూరు

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మంగళవారం జి.కొండూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి "పీఎం సూర్యఘర్" యోజన పథకం గురించి అవగాహన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.జి.కొండూరులో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర నుంచి పులివాగు వంతెన వరకు ర్యాలీ కొనసాగించారు.ఈ సందర్భంగానే ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ..పర్యావరణానికి తద్వారా ఆరోగ్యకర జీవితానికి మేలుచేసే పునరుత్పాదక ఇంధన వినియోగం దిశగా ప్రతిఒక్కరూ వెళ్లి,సౌర విద్యుత్‌ను ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రధాని మోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూర్య ఘర్ పథకంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు ఎమ్మెల్యే వసంత తెలిపారు.అలాగే ఈ పథకం 2024, ఫిబ్రవరి 15న ప్రారంభమైందని,ఇంటి పైకప్పుపై రాయితీతో, అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చున్నారు.అలాగే సూర్య ఘర్‌తో ప్రతి ఇంటికీ ఆర్థిక స్వావలంబన ఏర్పడుతుందని ఎమ్మెల్యే వసంత తెలిపారు.ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారాన్ని గణనీయంగా తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని,కేంద్ర ప్రాయోజిత పథకమైన పీఎం సూర్యఘర్ యోజన కింద ప్రతి ఇంటినీ సోలార్ ద్వారా విద్యుత్ వినియోగానికి అనుసంధానించేందుకు అడుగులు వేస్తోందన్నారు.భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు,ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలన్నారు.అలాగే కేటగిరీని బట్టి రాయితీ వుంటుందని,పీఎం సూర్య ఘర్ యోజన గృహ విని యోగదారులకు మాత్రమే వర్తిస్తుందన్నారు.దీని కింద 3 రకాల సామర్థ్యంతో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందని, మూడు కిలోవాట్ల సామర్థ్యం ఉన్న రూఫ్టప్ ఏర్పాటు వ్యయం 1.95 లక్షలు రూపాయలు కాగా,రాయితీ 78 వేల రూపాయలు వస్తుందన్నారు. అలాగే రెండు కిలోవాట్లయితే 1.40 లక్షల రూపాయలు కాగా,రాయితీ 60 వేల రూపాయలు వర్తిస్తుందని,ఒక కిలోవాట్ వ్యయం 70 వేల రూపాయలు కాగా,30 వేల రూపాయల రాయితీ లభిస్తుందని తెలిపారు. అలాగే లబ్దిదారులు వారి ఇంటి విద్యుత్ వినియోగాన్ని బట్టి రూఫ్ టాప్ సామర్థ్యాన్ని ఎంపిక చేసుకోవచ్చని.లబ్దిదారు వాటా 10 శాతం పోనూ,మిగతా మొత్తాన్ని 7 శాతం వడ్డీపై బ్యాంకుల ద్వారా రుణం ఇప్పించే బాధ్యతను అధికారులు చేపట్టారన్నారు.ఒకవేళ లబ్ధిదారు 10 శాతం వాటా కూడా చెల్లించలేని స్థితిలో ఉంటే, ఆ మొత్తాన్ని బ్యాంకు, స్త్రీనిధి, పొదుపు మొత్తం నుంచి అందించనున్నారని ఎమ్మెల్యే వసంత తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జి నూతులపాటి బాల కోటేశ్వర రావు (బాల),ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వసంత

ప్రజాభూమి ప్రతినిధి, జి.కొండూరు:



ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ మంగళవారం నియోజవర్గ పరిధిలోని పలువురు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.జి.కొండూరు:మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు బేతపూడి చిన్న నరసయ్య మేనల్లుడు బురదగుంట చందు (23) ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వసంత జి.కొండూరు గ్రామంలోని వారి నివాసానికి విచ్చేసి చందు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పుష్పములు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు.బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేశారు. కవులూరు:జి.కొండూరు మండలం కవులూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మున్నంగి మోహనరావు ఇటీవల మృతి చెందటంతో,ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వసంత కవులూరు గ్రామానికి విచ్చేసి మున్నంగి మోహనరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ....అనంతరం అదే కవులూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కొండల వెంకటేశ్వర రావు ఇటీవల మృతి చెందడంతో, ఎమ్మెల్యే వసంత గ్రామానికి విచ్చేసి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు.ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాముకు పటిష్ట భద్రత

## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం) భద్రతకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. నెలవారీ సాధారణ తనిఖీల్లో భాగంగా గొల్లపూడి మార్కెట్ యార్డులో ఈవీఎంలను భద్రపరిచే గోదామును మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సీసీ టీవీ కెమెరాలతో గోదాముకు ఏర్పాటు చేసిన కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందజేయడం జరుగుతుందన్నారు. రెవెన్యూ, ఎన్నికలు, పోలీస్ తదితర విభాగాల సమన్వయంతో ఈవీఎం గోదాము వద్ద నిరంతర పర్యవేక్షణతో గట్టి నిఘా పెట్టినట్లు వివరించారు. తనిఖీలో డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ చంద్రమౌళి, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ గోపాల్‌రెడ్డితో పాటు వై.రామయ్య (టీడీపీ), రాజా (బీజేపీ), ఏసుదాసు (ఐఎన్‌సీ) తదితరులు పాల్గొన్నారు.

# శిరస్త్రాణం( హెల్మెట్ ) ధరించండి ప్రాణాలు కాపాడుకోండి...

## జిల్లా ఎస్పీ బిందు మాధవ్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ,




వాహనదారులు ప్రయాణ సమయంలో శిరస్త్రాణం (హెల్మెట్) తప్పనిసరిగా ధరించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని కాకినాడ జిల్లా ఎస్పీ గరికిపాటి బిందు మాధవ్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎస్పీ బిందు మాధవ్ హెల్మెట్ ర్యాలీని జిల్లా పోలీస్ కార్యాలయంలో జెండా ఊపి ప్రారంభించి స్వయంగా వాహనం నడిపి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ఉండడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చుని, హెల్మెట్ యొక్క ఆవశ్యకత తెలియజేశారు. ఈ ర్యాలీ జిల్లా కార్యాలయం నుండి ప్రారంభమై భానుగుడి జంక్షన్, మెయిన్ రోడ్డు మీదుగా మసీద్ సెంటర్, బాలాజీ చెరువు సెంటర్, జెడ్పి జంక్షన్, నూకాలమ్మ తల్లి గుడి, భానుగుడి జంక్షన్ నుండి జిల్లా కార్యాలయమునకు చేరుకుంది. ఈ ర్యాలీలో కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీధర్ ఒకే వాహనంపై హెల్మెట్ ధరించి ప్రయాణించారు. ఈ ర్యాలీలో కాకినాడ ఎస్డిపిఓ మనీష్ దేవరాజ్ పాటిల్ పాల్గొన్నారు.ఈ ర్యాలీకి ట్రాఫిక్ 1 ఇన్స్పెక్టర్ ఎన్ రమేష్, ట్రాఫిక్ 2 ఇన్స్పెక్టర్ రామారావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ హరినాథ్ సారధ్యం వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాంతి భద్రతల సిబ్బంది, పోలీస్ ట్రాఫిక్ సిబ్బంది, ఎన్హెచ్ఎఐ సిబ్బంది, మహిళా రక్షక్, డాక్టర్లు, లారీ డ్రైవర్లు క్లీనర్లు, ద్విచక్ర వాహనదారులు సుమారు 400 మంది వరకు ర్యాలీలో పాల్గొన్నారు..

# దిక్కులేని సవాలకు దిక్కుగా నేనున్నానంటూ శ్రీ మహాప్రస్థానం

## వ్యాన్ డ్రైవర్ కేబీ అంబేద్కర్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



సొంతవారికి దహన సంస్కారాలు చేయడానికి నామోషీగా ఫీల్ అవ్వటం, వారిని పట్టించుకోకపోవడం లాంటివి జరుగుతున్న ఈ రోజులలో.. అనాథ శవాలను హిందూ ధర్మ శాస్త్రం ప్రకారం అంత్యక్రియలు చేస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నాడు ఓస్వచ్ఛంద సేవా సంస్థ మహాప్రస్థానం డ్రైవర్ కేబి అంబేద్కర్ . ఎక్కడా.. ఎవరూ.. అనాథలుగా పోకూడదని సంకల్పంతో తనకు చేతనైన సాయం చేస్తూ అంత్యక్రియలుకండిబోయిన వారి శ్రీ స్వచ్ఛంద సేవ సంస్థ చేయనడపబడుచున్న మహాప్రస్థానం వెహికల్ మీద ఎవరూ లేని అనాథ కు చుట్టుపక్కల వారి సహకారంతో కండిబోయిన వారి స్వచ్ఛంద సేవా సంస్థ శ్రీ మహాప్రస్థానం డ్రైవర్ కేబి అంబేద్కర్ చేసిన సేవా కార్యక్రమం ప్రజల్లో ప్రశంసలు అందుకుంటున్నాడు. మహాప్రస్థానం వెహికల్ మీద అనాథ బాడీని చుట్టుపక్కల వారి సహకారంతో విజ్జాపు రెడ్డి హిందూ స్మశానమునకు తీసుకువచ్చి స్మశానం సిబ్బంది సహకారంతో చుట్టుపక్కల వారి సహకారంతో ఆ యొక్క అనాథ బాడీకి తలకొరువు పెట్టి ఉచిత అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మానవత్వంతో ఇంతటి మంచి పని చేస్తున్న అంబేద్కర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందిస్తున్నారు. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు ఈ సందర్భంగా అంబేద్కర్ ప్రతి మనిషి పుట్టుకకు అందరూ ఉంటారని అలాగే చనిపోయేటప్పుడు కూడా అందరూ తోడు ఉండాలని అనాథలుగా వదిలేయకండ దయచేసి మహాప్రస్థానం డ్రైవర్ కేబి అంబేద్కర్ రిక్వెస్ట్ శ్రీ మహా ప్రస్థానం డ్రైవర్ కేబీ అంబేద్కర్. సెల్ నెంబర్.9347878713. వాట్సాప్ నెంబర్.8498874684. తెలియజేస్తే ఎప్పుడూ ముందు ఉంటానని ఆయన తెలిపారు.

# పోలీసులు వేధిస్తున్నారని పోలీస్ స్టేషన్ ఎదుట వ్యక్తి ఆత్మహత్య

## పోలీసుల వేధింపులతోనే తమ కుమారుడు ఆత్మహత్య

## రోడ్డుపై బైఠాయించిన గంగాధర కుటుంబ సభ్యులు

ప్రజాభూమి, పులివెందుల

పోలీసుల వేధింపులు తాళలేక మంగళవారం పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ ఎదుట పురుగుల మందు తాగి రెడ్డి బోయిన గంగాధర్ (30) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. పులివెందుల మండలం మొట్నూ తలపల్లె గ్రామానికి చెందిన గంగాధర్ పోలీసులు వేధిస్తున్నారంటూ స్టేషన్ ఎదుట పురుగు మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. దీంతో పోలీసులు అతడిని ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. గంగాధరకు భార్య సౌజన్య ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు.

**అరెస్ట్ కు భయపడి..**పులివెందుల మండలం మొట్నూతలపల్లె గ్రామానికి చెందిన రెడ్డి బోయిన గంగాధర్ అనే వ్యక్తి ఒక ఘర్షణ కేసులో అరెస్టు చేస్తారని భయపడి పురుగులు మందు తాగి పోలీస్ స్టేషన్కు వచ్చినట్లు సీఐ నరసింహులు తెలిపారు .గంగాధర అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన గడ్డం గంగాధర్ భార్యతో అక్రమ సంబంధం పెట్టుకోవడంతో పలు మార్లు పెద్దల సమక్షంలో పంచాయతీ చేశారని, రెడ్డి బోయిన గంగాధర్, గడ్డం గంగాధర్ పై దాడి చేయగా దాడిలో గాయపడిన గంగాధర్ పులివెం దుల అర్బన్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడని, ఆ కేసుకు సంబంధించి విచారణంచేందుకు రమ్మని పిలవగా ఎక్కడ అరెస్టు చేస్తారో అని భయపడి పురుగుల మందు డబ్బా తీసుకొని వచ్చి స్టేషన్ ముందు తాగారని ఆయనను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సిఐ నరసింహులు తెలిపారు.

**పోలీసుల వేధింపుల తోనే మా కుమారుడు మృతి** :పోలీసుల వేధింపులతోనే తమ కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని గంగాధర్ తల్లిదండ్రులు కృష్ణయ్య,తల్లి నరసమ్మ,భార్య సౌజన్యలు ఆరోపించారు. తమకు న్యాయం జరిగే వరకూ పోరాడతామని వారు పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించారు. ఒక ఘర్షణ కేసులో తమ కుమారుడిని పోలీసులు తరచూ వేధిస్తున్నారని తల్లిదండ్రుల ఆరోపించారు. తమకు తమ పిల్లలకు దిక్కు ఎవరంటూ సౌజన్య విలపించారు.





# సురక్షిత రహదారులతో భద్రమైన సమాజం

- రహదారి భద్రత మనందరి బాధ్యతగా ముందడుగు వేయాలి
- సమష్టి కృషితో రహదారి ప్రమాదాలను నివారిద్దాం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

భద్రమైన సమాజానికి సురక్షిత రహదారులపై సురక్షిత డ్రైవింగ్ కీలకమని.. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రహదారి భద్రతకు బాధ్యతగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.

36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు (జనవరి 16-ఫిబ్రవరి 15) సందర్భంగా కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ (కేడీఎల్‌వోఏ) ఆధ్వర్యంలో జిల్లా రవాణా శాఖ భాగస్వామ్యంతో మంగళవారం నగరంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా బెంజ్ సర్కిల్ వద్ద రహదారి భద్రతా ర్యాలీని పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు ప్రారంభించగా..కలెక్టరేట్ వద్ద ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతిఒక్కరూ రహదారులను బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాల్సిన అవసరముందన్నారు. ఓ ఉద్యమ స్ఫూర్తితో రహదారి ప్రమాదాలు జరక్కుండా కృషిచేయాలన్నారు. అమూల్యమైన మన జీవితాలు రహదారి ప్రమాదాల వల్ల చిన్నాభిన్నం కాకూడదని.. ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించాలన్నారు. ప్రమాదం జరిగాక బాధపడేకంటే, జరక్కుండా జాగ్రత్తపడటం అత్యుత్తమమని పేర్కొన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రధానంగా బ్లాక్‌స్పాట్‌లపై దృష్టిసారించి తగిన చర్యలు



తీసుకుంటున్నామని.. ఏవైనా లోపాలు ఉంటే యుద్ధ ప్రాతిపదికన సవరిస్తున్నట్లు వివరించారు. రవాణా, రహదారులు-భవనాలు, పోలీస్, ట్రాఫిక్ తదితర విభాగాల అధికారులతో ఎప్పటికప్పుడు రహదారి భద్రతా కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవసరం మేరకు స్పీడ్ బ్రేకర్లు, సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ లిమిట్ బోర్డులు, రంబల్ స్టిక్టర్స్ వంటివి ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. రహదారి భద్రత విషయంలో రవాణా, పోలీసు, ట్రాఫిక్ తదితర శాఖలు చూపుతున్న చొరవతో పాటు లారీ యజమానుల అసోసియేషన్ కూడా బాగా కృషిచేస్తుండటం అభినందనీయమని.. ఇదే స్ఫూర్తిని మనమందరం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరముందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.కార్యక్రమంలో కేడీఎల్‌వోఏ ప్రెసిడెంట్ నగుమోతు రాజా, జనరల్ సెక్రటరీ ఏవీవీ సత్యనారాయణ, డీటీసీ ఎ.మోహన్, ఆర్‌టీవోలు ఆర్.ప్రవీణ్, కె.వెంకటేశ్వరరావు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

# ప్రతి ఇల్లు సూర్యఘర్ వెలుగుల హరివిల్లు కావాలి. విద్యుత్ చార్జీలు చెల్లింపుల భారం తగ్గించాలన్నదే లక్ష్యం..

**పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి..**

**ఎంపి కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ప్రజలకు విద్యుత్ బిల్లుల చెల్లింపుల భారం తగ్గించేందుకు అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఇంటిని సూర్యఘర్ వెలుగులతో నింపి హరివిల్లు చేసుకోవాలని, సోలార్ ప్యానెల్ కనెక్షన్‌ల కొరకు తక్షణమే పేర్లు నమోదు చేసుకోవాలని ఎంపి కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశలు పిలుపునిచ్చారు. సూర్యఘర్ పథకం పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ర్యాలీని మంగళవారం ఎంపి కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ లు పటమట ఎన్‌టిఆర్ సర్కిల్ నుండి ప్రారంభించి గురునానక్ కాలనీ వరకు ప్రజలతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం గురునానక్ కాలనీలో సోలార్ ప్యానెల్‌ను అమర్చిన గృహాన్ని సందర్శించి లబ్దిదారుని అభినందించారు.

ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ ప్రజలకు విద్యుత్ చెల్లింపుల బారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్యఘర్ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. అతి తక్కువ ఖర్చుతో లబ్దిదారులు ఇంటి పై సోలార్ ప్యానెల్‌ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా తయారైన విద్యుత్‌ను ఉచితంగా గృహ అవసరాలకు వినియోగించుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లింపులు చెల్లించవలసిన అవసరం ఉండదన్నారు. తద్వారా ఎంతో ఆర్థిక ప్రయోజనం పొందగలుగుతారన్నారు. లబ్దిదారులు రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల ప్రభుత్వ రాయితీతో ఇంటి కప్పుపై ప్యానెల్స్‌ను ఏర్పాటు చేసుకోవలసి ఉంటుందన్నారు. రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల రాయితీతో



ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రాయితీ మినహా మిగిలిన సొమ్మును తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చన్నారు. దాదాపు 20 ఏళ్లపాటు ఉచితంగా సౌర విద్యుత్‌ను పొందొచ్చని వివరించారు. 3 కేవీ వ్యవస్థ ద్వారా నెలకు 300 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉత్పత్తి చేయొచ్చని.. మన అవసరాలకు సరిపడా మిగిలిన సౌర విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇవ్వడం ద్వారా ఆదాయం పొందవచ్చునని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ సూర్యఘర్ పథకం ద్వారా జిల్లాలో 2 లక్షల ఇళ్ళకు సోలార్ విద్యుత్ ప్యానెల్‌ను అమర్చి జిల్లాను అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. 1లక్ష మందికి పైగా లబ్దిదారులకు బ్యాంకుల నుండి రుణాలను మంజూరు చేయాలని నిర్ణయించామన్నారు. ఇప్పటివరకు సుమారు 800 మంది లబ్దిదారులు రుణాల కొరకు ధరఖాస్తు చేసుకోవడం జరిగిందని ఇందులో 700 మందికి పైగా లబ్దిదారులు 10 శాతం భాగస్వామ్యాన్ని చెల్లించడం జరిగిందన్నారు. బ్యాంకు నుండి రుణం పొందిన లబ్దిదారులు సూర్యఘర్ పథకం ద్వారా ఉచితంగా విద్యుత్‌ను వినియోగించుకుని ప్రతి నెల సాదరణ విద్యుత్ బిల్లు చెల్లించడం ద్వారా ఆదా అయ్యే సొమ్మును బ్యాంక్ రుణం కింద చెల్లిస్తే రుణం తీరుతుందన్నారు. లబ్దిదారులు ఇంటి కప్పుపై ప్రభుత్వ రాయితీతో పాటు అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని ఉచితంగా విద్యుత్‌ను వినియోగించుకుని ప్రజలకు కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. లబ్దిదారులు సూర్యఘర్ పథకం కింద రుణం కొరకు ధరఖాస్తు చేసుకుంటే కాలయాపన చేయకుండా స్వీకరించిన ధరఖాస్తులను పరిశీలించి తక్షణమే రుణాలను మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించామన్నారు. ఇప్పటివరకు దాదాపు 70 వేల మంది లబ్దిదారులు ప్యానెల్‌ను పొందేందుకు పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. స్వయం సహాయక సంఘ మహిళలు కూడా పెద్దఎత్తున రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారన్నారు. ప్రజలు సౌర శక్తి విద్యుత్‌ను వినియోగించుకోవడం ద్వారా కాలుష్య రహిత పర్యావరణ హిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.

అనంతరం గురునానక్ నగర్‌లో సోలార్ విద్యుత్ ప్యానెల్‌ను అమర్చుకున్న మన్న నాగ భాస్కరాంబ గృహానికి వెళ్ళి ఇంటి పై కప్పుపై సోలార్ ప్యానెల్‌ను పరిశీలించి సోలార్ ప్యానెల్ ద్వారా విద్యుత్ తయారి వినియోగం వివరాలను అడిగి తెలుసుకుని లబ్దిదారుని అభినందించారు.

సూర్యఘర్ అవగాహన ర్యాలీలో మున్సిపల్ కమీషనర్ హెచ్.యం ధ్యాన చంద్ర, అదనపు కమీషనర్ డా. డి. చంద్రశేఖర్ పివోయుసిడి పి. వెంకటనారాయణ, జోనల్ కమీషనర్ ప్రభుదాస్, డీఆర్‌డీఏ పీడీ కె. శీనివాస్‌రావు, ట్రాన్స్ కో ఎస్ఇ ఎ. మురళిమోహన్ కార్పోరేటర్ చెన్నుపాటి ఉషారాణి, ముమ్మనేని వెంకటప్రసాద్ స్థానిక నాయకులు గద్దె క్రాంతి కుమార్ స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం హామీల అమలులో సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్

**ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ద్రోహి**

**చంద్రబాబు నాయుడు**

**ఇచ్చిన హామీలను నెరవేర్చిన ధీరుడు**

**జగన్మోహన్ రెడ్డి**

**ఎంపీ అవినాష్ రెడ్డి**

ప్రజాభూమి, పులివెందుల(లింగాల)

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేని ద్రోహి చంద్రబాబు నాయుడు అని, ఇచ్చిన హామీలను నెరవేర్చిన ధీరుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, కూటమి ప్రభుత్వం 8 నెలలోనే సూపర్ సిక్స్ అమలు చేయలేక సూపర్ ఫ్లాప్ అయిందని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళ వారంలింగాల మండలం చిన్న కుడాల గ్రామంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వస్తే బాబుషూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ అంటూ సూపర్ సిక్స్ పథకాలు అంటూ ప్రజలు నమ్మించి మోసం చేశారన్నారు. ఎన్నికలకు ముందు ఎన్నో పథకాలు ఇస్తామని చెప్పి పథకాలు నెరవేర్చలేని ప్రభుత్వం కూటమి



ప్రభుత్వమన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి ఏడాదికి 18000 రూపాయలు ఇస్తానని చెప్పడం జరిగిందన్నారు. ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నా రు. ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లి వందనం వస్తుందని ఎన్నికలకు ముందు చెప్పిన బాబు ఇప్పుడు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పై చంద్రబాబు నాయుడు ఏ పథకము చేయలేము అని స్పష్టం చేయడం జరిగిందన్నారు. 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చేటప్పుడు చంద్రబాబు నాయుడు చేసిన అప్పు 5 లక్షల కోట్లు అప్పు ఉంది అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రమాణం స్వీకారం చేసే నాటికి కేవలం 100 కోట్లు బడ్జెట్లో మాత్రమే అయి నా జగన్మోహన్ రెడ్డి చెప్పిన హామీలన్నీ కోవిడ్ టైంలో కూడా సాకులు చెప్పకుండా ప్రజలకు చెప్పిన హామీలు నెరవేర్చారన్నారు.చంద్రబాబు పూర్తి కోమన్నోతల ,ఎగువపల్లి,దిగువపల్లి, మురారి చింతల, గుణగణపల్లి, ఇవాళ ఈ గ్రామాలన్నీ నీటి కోసము తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విచ్చల విడిగా జూదాలు ఎక్కువైపోయి దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రైతులకు సంబంధించిన ట్రాన్సుర్మర్ లు కూడా దొంగలించే పరిస్థితికి దొంగలు చేరుకున్నారన్నారు. అధికార పార్టీ నాయకులు జూదాలాడిస్తూ లక్షల రూపాయలు సంపాదిస్తున్నారన్నారు. జూదంలో డబ్బులు పోగొట్టుకొన్న వ్యక్తులు దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. టిడిపి అధికారం వచ్చింది కేవలం ముగ్గురాయి దొంగతనం చేయడానికి, జూదాల ఆడించుకోవడానికి వైకాపా నాయకుల పైన దౌర్జన్యాలు చేయడానికి ప్రభుత్వం వచ్చినట్టుందన్నారు. సింహాద్రిపురంలో కేవలం ఐదు శాతం పనులు మాత్రమే పాఠశాలలో మిగిలిపోతే వాటిని కూడా వేసేందుకు ఎనిమిది మాసాలు పట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అంబకపల్లె బాబు రెడ్డి, రమేష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, దామోదర్ రెడ్డి,తదితరు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైంది

## రాబోయే రోజులు మళ్లీ మనవే - కార్యకర్తలతో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడం లో విఫలమైందని మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళ వారం ఆయన నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవైకాపా నాయకులు, కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని మళ్లీ మంచి రోజులు మనకు వస్తాయని,పార్టీ తోడుగా ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం తప్పుడు హామీలు ఇచ్చి గద్దెనెక్కింది అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోతున్నామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఒప్పుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలే తొందరలోనే కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు



ఆసన్నమవుతున్నాయన్నారు. రాష్ట్రంలో జగనన్న ఏ ఊరికి వెళ్ళినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జగనన్న పథకాలు నిలిచిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## స్పీకర్ వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి.
### ఆదివాసీ గిరిజన సంఘం

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ 1/70 చట్టం గురించి చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం ఏలూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తెల్లం రామకృష్ణ, ధర్ముల రమేష్ డిమాండ్ చేశారు.ఈ మేరకు స్థానిక పత్రికలకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.విశాఖపట్నం కేంద్రంగా నిర్వహించిన ప్రాంతీయ పెట్టుబడిదారుల సదస్సులో అసెంబ్లీ స్పీకర్ చేసిన వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం ఏలూరు జిల్లా కమిటి ఖండిస్తున్నట్లు తెలిపారు. 1/70 చట్టం సవరణ ద్వారానే ఏజెన్సీ ప్రాంతాల్లో పెట్టుబడులకు అవకాశాలు ఉంటాయన్న స్పీకర్ చేసిన వ్యాఖ్యలు గుర్తు చేశారు. రాజ్యాంగబద్ధమైన ఉన్నత పదవైన స్పీకర్ స్థాయిలో ఉన్న వారు ఇటువంటి వ్యాఖ్యలు చేయకూడదని రాజ్యాంగం పేర్కొన్నట్లు చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ మాత్రం ఆదివాసీ చట్టాలపై,హక్కులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు.స్పీకర్ వ్యాఖ్యలను ప్రభుత్వ వైఖరి ప్రకటించినట్లు భావించి, ఆదివాసీ సమాజం బహిష్కస్తున్నారని ప్రకటించారు. ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ఒక టూరిజం పరిశ్రమ ద్వారానే సాధ్యమనే తప్పుడు అభిప్రాయంతో పాలకులు ఉన్నారని, ఏజెన్సీ ప్రాంతాలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే కుట్ర జరుగుతోందని ఆదివాసీ గిరిజన సంఘం భావిస్తోందని అన్నారు . ఇప్పటికే గిరిజన ప్రాంతంలో 1/ 70 చట్టాన్ని పాలకులు నిర్వీర్యం చేశారని ఆరోపించారు. చట్టాన్ని అమలు చేయవలసిన ప్రభుత్వాలే టూరిజం పేరుతో వందలాది ఎకరాల భూములను ఇప్పటికే ఆక్రమించారని, 1/70 చట్టాన్ని సవరించాలని వ్యాఖ్యానించడం రాజ్యాంగ హక్కులను, ఆదివాసి చట్టాలను ధిక్కరించడం అవుతుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి చిన్న తరహా పరిశ్రమలను ఐటిడిఏ ద్వారా ఏర్పాటు చేయవచ్చని సూచించారు.

## పదవ తరగతిలో 100% సత్ఫలితాలు సాధించాలి
### ఐటిడిఎ పిఒ కె.రాములు నాయక్.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



రానున్న పదవ తరగతి పరీక్షలలో ఐటిడిఏ పదవిలోని పాఠశాలల్లో 100% సత్ఫలితాలను సాధించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కె.రాముల నాయక్ అన్నారు. కోట రామచంద్ర పురం ఐటిడిఏ సమావేశం మందిరం లో మంగళవారం గిరిజన పాఠ శాలలు, గురుకులాల ప్రధానో పాధ్యాయులు, వసతి గృహాల సంక్షేమ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పిఓ రాములు నాయక్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 100 రోజులు కార్యాచరణ ప్రణాళికలను అమలుపరిచి, గిరిజన సంక్షేమ పాఠశాలల్లో 100% సత్ఫలితాలను సాధించాలని లక్ష్యాలను నిర్దేశించారు. గిరిజన సంక్షేమ విద్యాలయాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల హాజరుశాతంపై ప్రత్యేక దృష్టి కేంద్రకరించి, పూర్తిస్థాయిలో విద్యార్థులు పాఠశాలలకు హాజరయ్యేటట్లు చూడాలన్నారు. డ్రాప్ అవుట్ విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో ప్రవేశపెట్టడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. వసతిగృహాల్లో విద్యార్థులకు నిర్దేశించిన మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశానికి ఐటిడిఏ ఏపీవో, డిడి పివిఎస్ నాయుడు, డివైఈవో జి. రామ్మోహన్రావు, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లత, పీఎంఆర్ సి ఎఎంఒ శిరమయ్య, తదితరులు హాజరయ్యారు.

## ఆదివాసి చట్టాల జోలికొస్తే చూస్తూ ఊరుకోం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ఆదివాసి చట్టాల జోలికొస్తే చూస్తూ ఊరుకోం అని రంపచోడవరం జిల్లా ఆదివాసి గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పులి సంతోష్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ఓ ప్రకటనలో మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియాలో టూరిజం అభివృద్ధికి 1/70 చట్టం అడ్డుగా ఉందని చట్టం సవరించాలని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ప్రకటించడం స్పీకర్ వ్యక్తి గతమా తెలుగుదేశంపార్టీ విదానమా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, టూరిజం అభివృద్ధికి షెడ్యూల్ ప్రాంతంలో 1/70 చట్టం సవరించాలని రాష్ట్ర ప్రభుత్వ అసెంబ్లీ స్పీకర్ ప్రకటన తక్షణమే వెనక్కు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఆదివాసి సమాజమంతా అసెంబ్లీ స్పీకర్ గిరిజన వ్యతిరేక విధానాన్ని ఖండించాలని,1/70 చట్టం రక్షణకు సిద్ధం కావాలని, ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ విధానం విజన్ 2020 పేరుతో 1/70 చట్టసవరణ నేడు విజన్ 2047 పేరుతో 1/70 చట్టం సవరణ కుట్రను ఆదివాసులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం వి ఆర్ పురం మండల కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్, పులి బొజ్జి, కారం సుందరయ్య, పొడియం రాము, తోడం రాజు, చిక్కల రామారావు తదిరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా యువనేత పప్పు నవీన్ బర్త్డే సెలబ్రేషన్స్
### బెస్ట్ విషెస్ తెలిపిన యనమల దివ్య

ప్రజా భూమి తుని

తెలుగు దేశం పార్టీ యువనేత పప్పు నవీన్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి.తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయ ఆరంగ్రేటం చేసిన పప్పు నవీన్ చురుకైన పాత్ర పోషిస్తున్నారు.ప్రజాహిత కార్యక్రమాల్లో తనదైన శైలి ప్రదర్శించి పదిమందికి ఉపయోగపడే ప్రజాభ్యుదయ కార్యక్రమాలు చేస్తూ అందరివాడనిపించుకుంటున్న నవీన్ జన్మదిన వేడుకలు తెలుగు దేశం అభిమానులు స్నేహితులు.శ్రేయోభిలాషుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరిగాయి.ఉదయం తేటగుంట క్యాంప్ కార్యాలయం వద్ద సాయంత్రం సొంతూరు టి.వెంకటాపురంలో నవీన్ బర్త్డే సెలబ్రేషన్స్ జరిగాయి.క్యాంప్ కార్యాలయం వద్ద ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విఫ్ యనమల దివ్య కేక్ కట్ చేసి నవీన్ కు బర్త్డే విషెష్ తెలిపారు.సీనియర్ నాయకులు యనమల రాజేష్ సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్,తో పాటు దూలం మురళి కృష్ణ, బంటుపల్లి అన్వేష్,అప్పన రమేష్,నేమాల కృష్ణ,సరిపల్లి బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా తేటగుంట మాజీ సర్పంచ్ గజ్జి అప్పలరాజు ఏర్పాటు చేసిన నవీన్ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విఫ్ యనమల దివ్య కేక్ కట్ చేసారు రోగులకు పండ్లు పంచిపెట్టారు.అదేవిధంగా పండుగ వాతావరణాన్ని తలపించేలా వెంకటాపురంలో కూడ నవీన్ జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి.అభిమానులుబర్త్డే విషెష్ చెప్పేందుకు పోటీపడ్డారు



## ప్రజా ప్రయోజనాలపై పాత్రికేయులు దృష్టి సారించాలి
### -షబ్బీర్ సన్మాన సభలో వక్తలు

ప్రజాభూమి హిందూపురం టౌన్

పాత్రికేయులు తమ వృత్తిలో గుర్తింపు పొందాలంటే ప్రజా ప్రయోజనాలపై దృష్టి సారించి, వివిధ సమస్యలను పరిశీలనాత్మకంగా కథనాల ద్వారా వెలుగులోకి తీసుకుని రావాలని సీనియర్ పాత్రికే యులు, పలువురు రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఇటీవల సీనియర్ పాత్రియులు షబ్బీర్ కి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పాత్రియుడిగా ఎంపిక చేసి బొమ్మరెడ్డి అవా ర్డును అందించి సత్కరించడం జరిగింది. ఈ నేపథ్యంలో మంగళవారం ప్రెస్ క్లబ్ లో షబ్బీర్ కు సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు ప్రెస్ క్లబ్ కార్యదర్శి ప్రశాంత్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి హాజరైన శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, పట్టణ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్, సీనియర్ నాయకులు నెట్టప్ప, కౌన్సిలర్లు రాఘవేంద్ర, ఆయూబ్ ఖాన్, దుర్గా నవీన్, అఖిల



భారత ఫ్రీడం ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజినేయులు, సీనియర్ పాత్రికేయులు రాంప్రసాద్, సుధాకర్, ఫణి, చంద్ర శేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ, ప్రశ్నించే వారే పాత్రికేయులని, క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలపై దృష్టి సారించి వాటిపై అధికారులు, అధికార పార్టీ నాయకులను నిత్యం ప్రశ్నించి ఆ సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలన్నారు. హిందూపురం పట్టణంలో విలేకరిగా పనిచేసినా షబ్బీర్ రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకు రావడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా తూమకుంట పారిశ్రామిక వాడలో కార్మిక శ్రమ దోపిడి, కాలుష్యం ఇతర సమస్యలతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో పరిశీలనాత్మక కథనాలు విశ్లేషణతో వెలుగులోకి తీసుకొచ్చారని తెలియజేశారు. తన ప్రతిభను గుర్తించిన సాహితి సంస్థ బొమ్మారెడ్డి అవార్డుతో సత్కరించడం అభినందనీయమన్నారు. ఇదే విధంగానే పాత్రికేయులందరూ ప్రజా సమస్యలపై దృష్టి సారించి ప్రత్యేక కథన రూపంలో వెలుగులోకి తీసుకొచ్చే విధంగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందించారు. అదే విధంగా పలువురు రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు షబ్బీర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు అంజీనమూర్తి, రమేష్, లక్ష్మి రెడ్డి, అల్లీపీరా, ప్రకాష్, చరణ్, ప్రదీప్, జబీవుల్లా, జనార్దన్, మాళప్ప, అంజప్ప, దానప్ప, గిరి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో సమాజం పట్ల బాధ్యత కలిగించేందుకు ఆదిత్య కృషి - డా నల్లమిల్లి శేషారెడ్డి
### ఆదిత్య లో మెగా రక్తదాన శిబిరం

ప్రజా భూమి గండేపల్లి.

ఆదిత్య విద్యా ప్రాంగణం సూరంపాలెం నందు మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహిం చడం జరిగింది. ఈ మెగా రక్తదాన శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డా. నల్లమిల్లి శేషారెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల జనరల్ సెక్రటరీ శ్రీమతి లక్ష్మీరాజ్యం మేడం, ప్రో.ఛాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి, డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.. అనంతరం విలేకరుల సమావేశంలో డా. శేషారెడ్డి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ఆదిత్య వ్యవస్థాపక సభ్యులు, ఆదిత్య విద్యాసంస్థల జనరల్ సెక్రటరీ శ్రీమతి నల్లమిల్లి లక్ష్మీరాజ్యం గారి జన్మదినం జనవరి 28 తేదీ (ఆదిత్య వ్యవస్థాపక దినోత్సవం-ఫౌండర్స్-డే) సందర్భంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుంది దీనికి యాజమాన్యం, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సంవత్సరం కూడా 1350 మంది సిబ్బంది మరియు విద్యార్థులు ఈ రక్తదాన శిబిరంలో




రక్తదానం చేయడం జరిగిందని తెలియజేశారు. విద్యార్థులలో సమాజ సేవా భావం కలిగించేందుకు ప్రతీ సంవత్సరం విద్యార్థులచే ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.జనవరి మరియు ఆగస్టు నెలలలో తప్పనిసరిగా సంవత్సరానికి రెండు సార్లు మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ అవసరం మేరకు ప్రతి రెండు నెలలకు విద్యార్థులు బ్లడ్ బ్యాంకు లకు వందల సంఖ్యలో రక్తదానం చేయడం జరుగుతుందని అంతేకాకుండా కొన్ని రేర్ గ్రూప్ ల రక్తదాతలును గుర్తించి అత్యవసరమైన సందర్భా లలో ఫోన్ ద్వారా సమాచారం అందుకుని రక్తదానం చేసే విధంగా కొన్ని గ్రూపులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాలో గల ప్రముఖ బ్లడ్ బ్యాంక్ కాకినాడ రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రులు పాటు కాకినాడ లోని అక్షయ వాలంటరీ బ్లడ్ బ్యాంక్, రోటరీ, ఇండియన్ రెడ్ క్రాస్, శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్, మరియు రాజమండ్రి లోని విజయశ్రీ, వై.ఎస్.ఆర్. జక్కంపూడి రామ్మోహన్ రావు బ్లడ్ బ్యాంక్ రాజమండ్రి,రోటరీ బ్లడ్ బ్యాంక్ పెద్దాపురం వారు రక్తాన్ని సేకరించటం జరిగింది అని సతీష్ రెడ్డి తెలియజేశారు. రక్తదానాన్ని సిబ్బంది మరియు విద్యార్థులందరూ ఒక అలవాటుగా మార్చాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రతీ సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. 2018 వ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో ఒకే రోజులో అత్యధిక యూనిట్ల రక్తదానం చేసిన సందర్భంగా ఆదిత్య సంస్థ అప్పటి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా యజమాన్యం ఏర్పాటుచేసిన వివిధ సౌకర్యాల పట్ల బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సమావేశంల లోప్రిన్సిపాల్స్ ,డా.ఆదిరెడ్డి రమేష్, డా.కె.రవి శంకర్, డా.డి.సతీష్ కుమార్, ,ఎస్.టి. ఎవి.ఎస్.కుమార్, వివిధ విభాగాల డీన్ లు ,వివిధ బ్లడ్ బ్యాంక్ ల ప్రతినిధులు డాక్టర్లు మరియు వివిధ విభాగాధి పతులు, ఎన్.ఎస్.ఎస్.కో.ఆర్డినేటర్ లు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగా రావులమ్మ తల్లి సంబరాలు

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట గ్రామం లో శ్రీ దుర్గా రావులమ్మ అమ్మ వారి సంబర మహోత్సవాలు రెండో రోజు ఘనంగా నిర్వహించారు. దీనీలో భాగంగా జగ్గంపేట లో శెట్టిబలిజ పేట పెద్దలు నిర్వహించారు. ఈ సమర మహోత్సవాలు శెట్టిబలిజ పేట రామాలయం నుంచి మొదలుకొని గ్రామంలో పురవీధుల తిరుగుతూ మెయిన్ రోడ్ గుండా సాయంత్రం కి రామాలయానికి చేరుకుంటుంది. ఈ సంబరం గత 75





సంవత్సరాలు నుంచి పూర్వీకుల ఆనవాయితీగా వస్తుందనీ కాలనీవాసులు తెలిపారు. ఈ సంబర మహోత్సవంలో గరగ నృత్యాలు , శక్తి వేషాలు , బండ్ల పై అమ్మవారు , వెంకన్న బాబు, తదితర వేషాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సంబర మహోత్సవంలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా జగ్గంపేట రఘునాథరావు ఆధ్వర్యంలో పోలీస్ గస్తీ నిర్వహించారు.

## ఏఎస్‌డీఎస్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాళ్లు నిర్మాణం

ప్రజాభూమి, వి.ఆర్.పురం

ఏఎస్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని గుల్లేటివాడ, దారపల్లి, నూతిగూడెం, తెల్లవారిగూడెం గ్రామాలలోని గ్రామస్తులు స్వచ్ఛందంగా కమ్యూనిటీ హాళ్లు నిర్మించుకోవడం జరిగింది. ఈ హాళ్లను స్థానిక ప్రజలు మీటింగులు పెట్టుకోవడమే కాకుండా, వివిధ సమూహాల కార్యకలాపాలకు, వినియోగించ వచ్చు. నూతిగూడెం గ్రామంలో అంగన్వాడి పరిసరాలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ లో భాగంగా పిల్లలకు అవసరమైన డ్రైనేజ్ పనులను సుబ్రం చేయించారు, అలాగే కనెక్టింగ్ డ్రైనేజ్ నిర్మించారు.ఈ కార్యక్రమం ఎస్ డి ఎస్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ గాంధీ బాబు, ప్రాజెక్ట్



మేనేజర్ చల్లారి సాయి చైతన్య, క్లస్టర్ కో ఆర్డినేటర్ ఎన్ రవి, ఎస్ నాగమణి మరియు గూంజ్ సంస్థ నుండి తిరుపతి రావు మాట్లాడుతూ గ్రామస్తులు అందరూ కలిసి కమిటీ హాల్స్ నిర్మించుకోవడం వలన వారికి 5,70,000 రూపాయల విలువగల నిత్యవసర





సరుకుల మరియు బట్టలు కిట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం వల్ల స్థానిక ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఎలాగో నేర్చుకున్నారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి సాంఘిక సేవా కార్యక్రమాలు జరగాలని ఆశిస్తున్నామని తెలియజేశారు.

## రహదారి ప్రమాద బాధితులకు సహాయం చేయడం మనందరి బాధ్యత

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

రహదారి ప్రమాద బాధితులకు సహాయం చేయడం మనందరి బాధ్యత అని, ప్రాణాంతక రహదారి ప్రమాదాలలో, క్షతగాత్రులను గోల్డెన్ అవర్ సమయంలో ఆసుపత్రి లేదా ట్రామా కేర్ సెంటర్కు తరలించి, తగిన చికిత్సను అందించడం ద్వారా, ప్రాణాలను కాపాడిన, ప్రాణదాతలకు, ప్రభుత్వం ద్వారా 5 వేల నగదు మరియు సర్టిఫికేట్ అందించ బడుతుందనీ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చల్లారావు అన్నారు. మంగళవారం మండల పరిధి రేకపల్లి గ్రామం నుంచి కూనవరం వరకు చింతూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో కూనవరం విఆర్ పురం మండలాల మ్యాజిక్ డ్రైవర్లు, ఆటోవాలాలతో రోడ్డు భద్రత వారోత్సవాలు సంద ర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవిఐ మ్యాజిక్కు డ్రైవర్లు, ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించి రోడ్డు భద్రత గురించి వారికి అవగాహన కల్పించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం



నడుపరాదనీ, రాష్ డ్రైవింగ్ సిగ్నల్ జంపింగ్ నేరమని, పరిమితికి మించి ఆటోలలో ప్రయాణించరాదనీ, వాహనం నడుపుటకు రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్, ఇన్సూరెన్స్ సర్టిఫికేట్స్ తప్పనిసరిగా ఉండాలని, సెల్ ఫోన్లో మాట్లాడుతూ వాహనం నడుపుట అత్యంత ప్రమాదకరమని, హెల్మెట్ ధారణ ప్రాణానికి రక్షణ అని, సీట్ బెల్ట్ ధరించండి భద్రంగా గమ్యం చేరండి అని తదితర రోడ్డు భద్రత చర్యలు పై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత చర్యలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ప్రమాదంలో గాయపడిన రేఖపల్లి గ్రామానికి చెందిన మ్యాజిక్ డ్రైవర్ చీమల వెంకటేశ్వర్లు(వెంకన్న) కు ఎం వి ఐ 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం, అలాగే మ్యాజిక్ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు 5వేలు రూపాయల నగదును, ఎం వి ఐ తన చేతుల మీదుగా బాధితునికి అందించారు. అలాగే బాధితుడు వెంకన్న కు స్థానిక ఏ ఎస్ఐ రాధా కృష్ణ కూడా ఐదు వేల రూపాయల నగదు సాయం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్, సత్యనారాయణ, స్థానిక పోలీసు సిబ్బంది, చింతూరు రవాణా శాఖ సిబ్బంది, మ్యాజిక్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు సంతోషం వ్యక్తం




ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం ఉప్పాడ బస్టాండ్ కూడలి వద్ద మాదిగ దండోరా నాయకులు,రిక్షా కార్మికులు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడంతో డప్పులు కొట్టి ఆనందం వ్యక్తం చేసిన మాదిగ సోదరులు, రిక్షా కార్మికులు, డప్పు కళాకారులు, మాదిగ దండోరా నాయకుల ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చేసిన పోరాటాలు ప్రజా సంక్షేమం కోసం చేసిన ఉద్యమాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాదిగ దండోరా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవ్ టీజింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

**- ఆడపిల్లలను ఏడిపిస్తే తాటతీస్తా మాస్ వార్నింగ్ ఇచ్చిన**

**- పట్టణ ఎస్ఐ మణికుమార్**



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

ఏడిపించినట్టు కానీ ఈవ్ టీజింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవమని పిఠాపురం పట్టణ ఎస్ఐ వి.మణికుమార్ అన్నారు. మంగళవారం పిఠాపురం పట్టణంలోని స్థానిక ఆర్.ఆర్.బి.హెచ్ఆర్. జూనియర్ కాలేజ్ వద్ద పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్ మరియు పిఠాపురం పట్టణ ఎస్ఐలు వి.మణికుమార్ వారి సిబ్బందితో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా వాహన తనిఖీలు నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు పత్రాలు లేనటువంటి వాహనాలని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ముఖ్యంగా కాలేజీలు, స్కూల్స్ వదిలే సమయంలో ఈవ్ టీజింగ్ జరగకుండా ప్రతి స్కూలు, కాలేజీల వద్ద పోలీస్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు.

## వాహనదారులు ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలి
## హైవే పిడి సురేంద్ర నాథ్



ప్రజా భూమి ప్రతినిధి రావులపాలెం.

ప్రతీ వాహనదారులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అనారోగ్యం ఏర్పడితే వెంటనే వైద్యులను సంప్రదించాలని, అనారోగ్యంతో వాహనాలు నడపరాదని ఎన్ హెచ్ పిడి సురేంద్రనాథ్ పేర్కొన్నారు. రావులపాలెం ఈతకోట టోల్ ప్లాజా వద్ద 36 వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలులో భాగంగా టోల్ ప్లాజా వద్ద రాజమండ్రి వేద హాస్పిటల్ వారిచే ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రాజెక్ట్ మేనేజర్ కే బాల సుబ్రమణ్యం, టోల్ మేనేజర్ కర్రీ వీర వెంకట సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. రాజమండ్రి వేద హాస్పిటల్ వైద్యులు తేజో ఫణింద్ర (ఆర్థోపెడిక్ & స్పైన్ స్పెషలిస్ట్ ), డాక్టర్ లక్ష్మి మృదుల ( గైనిక్ స్పెషలిస్ట్) పలువురు వాహనదారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 108 మంది వాహన దారులకు, రోడ్ వినియోగదారులకు, స్థానిక ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ డీ సురేంద్రనాథ్, టెక్నికల్ మేనేజర్ అన్సారీ, టీం లీడర్ ఏ శ్రీనివాసరావు, క్యాషియర్ సురేష్ , ఐఎమ్ మేనేజర్ ప్రవీణ్, హెచ్ఆర్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## యల్లమిల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం.



ప్రజాభూమి గండేపల్లి.

గండేపల్లి మండలం యల్లమిల్లి మరియు గండేపల్లి గ్రామాల్లో మంగళవారం నాడు మండలం వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగు రంగంలో పురుగు, తెగులు మందులు పిచికారీ కొరకు కూలీలు కొరత నివారించేందుకు ప్రభుత్వం కిసాన్ డ్రోన్ లు రైతు సంఘాలకు 80 శాతం రాయితీ పై అందించేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. అలాగే పిఏమ్కిసాన్ పథకం కింద రైతులకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి కి రూ. 6,000/- నుండీ రూ. 10,000/- కు కేంద్రం పెంచిందని తెలిపారు. ఈకార్యక్రమంలో విహెచ్ ఏ ఉదయ్, విఏఏ అంజలి, నాయకులు యరమాటి కాశి, పెనమర్తి భాస్కరరావు మరియు రైతులు పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో
## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈరోజు ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 400 మంది భోజనాలు స్వీకరించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం లో రాజనాల శ్రీను,సూరపురెడ్డి నరేష్,మాదారపు వీరబాబు, అంకం ఓం , గంధం శ్రీనివాస్, సత్తి సోమరాజు,రాపెటీ చిట్టిబాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## లోవలో ఎస్కలేటర్ కు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే దివ్య

### అమ్మవారికి గోపీనాథ్ దంపతులు సంప్రోక్షణ పూజలు

ప్రజా భూమి తుని

తుని ఎమ్మెల్యే యనమల దివ్య గోపీనాథ్ దంపతులు శ్రీశ్రీ తలుపులమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈవో విశ్వనాథ రాజు కార్యదక్షతతో లోవదేవస్థానం భక్తుల మనోభావాలకు అనుగుణంగా సర్వాంగసుందరంగా తీర్చిదిద్దే పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఆలయ పునర్నిర్మాణ పనులు దాదాపు 80 శాతం పూర్తయిన నేపథ్యంలో మిగతా పనులపై విశ్వనాథ్ రాజు దృష్టి సారించారు.మెట్ల మార్గం వెంబడి అమ్మవారి దర్శనం చేసుకోలేని భక్తులకు ఎస్కే లేటర్ సదుపాయం కల్పించాలన్న ప్రతిపాదనలను ఈవో విశ్వనాథ్ రాజు ఎమ్మెల్యే యనమల దివ్య ముందుంచారు.మంచి ఆలోచనలు మంచి పనులకు ప్రోత్సాహం అందించే ప్రభుత్వ విఫ్ యనమల దివ్య ఈవో ప్రతిపాదనలకు ఓకే చెప్పారు.



అన్నివిధాలా సహకరించేందుకు ముందుకు వచ్చారు. ఈనేపథ్యంలో ఎస్కే లేటర్ శంకుస్థాపనకు వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో దేవస్థానం అధికారులు ఘన స్వాగతం పలికారు.భూమి పూజ చేసిన అనంతరం యనమల దివ్య గోపీనాథ్ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఈసందర్భంగా 108 కలశాలు,108 మంది మహిళలతో వేదపండితుల మంత్రోచ్చారణల మహా సంప్రోక్షణ పూజాకార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ గొర్లె అచ్చియ్య



నాయుడు,, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు యనమల రాజేష్ సుర్ల లోవరాజు చింతంనీడి అబ్బాయి, దంతులూరి చిరంజీవి రాజు, అరిగెల నర్సింహమూర్తి, వంగలపూడి నాగేశ్వరరావు, యాదాల లోవ కృష్ణ వెలగా వెంకట కృష్ణారావు, గజ్జి రాంబాబు, బంటుపల్లి అన్వేష్, దూలం మురళి కృష్ణ,జక్కాన రాము నాయుడు,సుర్ల బోడయ్య మంతెన గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## పిఠాపురం మున్సిపల్ కౌన్సిల్ బడ్జెట్ సమావేశంలో రసాభాసగా మారిన కౌన్సిల్ సమావేశం

**పన్నుల డబల్ ఎంట్రీ పై మున్సిపల్ కమిషనర్ కనకారావుని నిలదీసిన కౌన్సిలర్లు అల్లవరం నగేష్**

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో పురపాలక సంఘంలో ఈరోజు మంగళవారం మున్సిపల్ చైర్మన్ గండేపల్లి సూర్యవతి అధ్యక్షతన కౌన్సిల్ బడ్జెట్ సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వాడి వేడిగా పన్నులపై కౌన్సిలర్లు మున్సిపల్ కనకారావుని సమస్యలపై నిలదీశారు బడ్జెట్ సమావేశంలో పన్నులు లిస్ట్ లో ఉందని పిఠాపురం ఇప్పుడు టాక్స్ రూపంలో పనులు వసూలు చేస్తున్న పిఠాపురం మున్సిపాలిటీ 70% వరకు పనులు చేస్తామని ఫిబ్రవరి 85% వసూలు చేస్తామని కమిషనర్ కనకారావు చెప్పారు.పన్నుల విషయంలో పదో వార్డ్ కౌన్సిలర్ అల్లవరపు నగేష్ బడ్జెట్ సమావేశంపై మాట్లాడుతూ పన్ను కట్టకపోతే కుళాయి కనెక్షన్ తొలగించండి ఇంటి కరెంటు పవర్ కట్ చేయండి అని చెప్తున్నారు కానీ వార్డులోని శానిటేషన్ బాగోలేదు వాటర్ రావట్లేదు అయినా పనులు ఎలా చెల్లిస్తారు అని కమిషనర్ ని నిలదీశారు ముందు అన్ని కరెక్ట్ గా ఉన్నప్పుడే పనులు చేయాలని అన్నారు. కోళ్ల బంగారు బాబు మాట్లాడుతూ



పన్నులు డబల్ ఎంట్రీ వస్తుంది అది ఎందుకు వస్తుందని కమిషనర్ ని అడగడంతో అది నేను వెరిఫికేషన్ చేశాను ఇక్కడ నుంచి అలా జరగకుండా చూసుకుంటానని అన్నారు 18 వ వార్డు కౌన్సిలర్ పంపను బోయిన అన్నపూర్ణ వార్డులోని అద్వానంగా ఉన్నాయి డ్రైన్లు బాగోలేదు వాటర్ రావట్లేదు అని ఒక పేపర్లో కథనం రావడంతో స్పందించలేదు అన్నారు ఏడ వార్డు కౌన్సిలర్ బోను దేవా మాట్లాడుతూ పిఠాపురంలోని 30 వార్డులోని చాలా అధ్వానంగా ఉన్నాయి అన్నారు గత సంవత్సరం పాత గేయ క్షేత్రంలో ఇంద్ర నగర్ నుంచి 20 మంది వర్కర్లు వెళ్లారు పనిచేసినందుకు డబ్బులు ఎందుకు ఇవ్వట్లేదు అడగడం జరిగింది. రాయుడు శ్రీనుబాబు 15 వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ 15 వార్డు మోహన్ నగర్ లో డ్రైన్ లన్ని చెత్త పేరుకుపోయి ఎక్కడ వాటర్ అక్కడ ఉంటుంది శాండిషన్ సెక్రటరీ గాని సిబ్బంది గానీ పట్టించుకుంటలేదు పని చేయడానికి వచ్చిన వ్యక్తిని కాలువ తీయట్లేదు అంటే మా మున్సిపల్ సాంటివి ఇన్స్పెక్టర్ ప్రభాకర్ ని నిలదీయగా జరిగింది పిఠాపురం 30 వార్డులోని దోమల విపరీతంగా ఉన్నాయి . దోమలు కుడితే దద్దుర్లు వస్తున్నాయి రోగాలు పాలవుతున్నారు ప్రజలు .దోమలకి ఫాగింగ్ చేయించాలని పిఠాపురం మున్సిపల్ కమిషనర్ కనకారావుని అడగడం జరిగింది మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ రెండు రోజుల్లో ఇంకొక వార్డు చెప్పిన ఫాగింగ్ చేయిస్తానని అన్నారు ఈ సమావేశంలో మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రిని కలిసిన జనసైనికుడు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును హిందూపురం నియోజకవర్గ జనసేన ఇన్ చార్జ్ ఆకుల ఉమేష్ మంగళవారం విజయవాడలో సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉమేష్ తో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి కోసం రూ.89 కోట్లు కేటాయించడం జరిగిందని ఉమేష్ వివరించారు. అదేవిధంగా నామినేటెడ్ పోస్ట్ విషయంలో తమకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరినట్లు ఉమేష్ తెలిపారు.






## బాలికల ఫుట్ బాల్ లో లేపాక్షి జట్టు విజయం

ప్రజాభూమి, హిందూపురం టౌన్


పట్టణంలోని ఎంజీఎం ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం బాలికల అండర్ - 13 విభాగంలో లేపాక్షి జట్టు విజయం సాధించింది. హిందూపురం టౌన్ ఫుట్ బాల్ క్లబ్ ఆధ్వర్యంలో అస్మిత ఫుట్ బాల్ లీగ్ అండర్ -13 బాలికల విభాగంలో మ్యాచ్ నిర్వహించారు. హిందూపురం, లేపాక్షి జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో లేపాక్షి జట్టు 2-1 గోల్స్ తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ రిఫరీలుగా మొహమ్మద్ సలీం, శివప్రసాద్, కృష్ణవేణి, జగదీష్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారుడు ఆజాద్, ఫిజికల్ డైరెక్టర్లు లోకనాథ్, రామాంజనేయులు, భాస్కర్, కోచ్ లు విజయవాణి, సుశీల, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## అబద్దాలలో దిట్ట చంద్రబాబు-సూపర్ సిక్స్ పై ఏడు నెలలకే చేతులెత్తేశారు

**-తల్లికి వందనం పథకాన్ని అమలు చేయలేదు**
**-దౌర్భాగ్య పాలనతో ప్రజల ఇబ్బందులు**
**-విలేకరుల సమావేశంలో దీపికా వేణు రెడ్డి**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

సుదీర్ఘ అనుభవం ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అబద్దాలు చెప్పడంలో దిట్ట అని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక వేణురెడ్డి విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలపై పచ్చి అబద్ధాలు చెబుతూ కోట్లాదిమందిని చంద్రబాబు మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల హామీలపై బాబు యూటర్న్ ప్రకటనపై మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయమంతా లాక్కోవడమే. అధికారంలోకి వచ్చాక ప్రజా ద్రోహమే చంద్రబాబు నైజం. ఏమాత్రం ప్రజల సంక్షేమం పట్టించుకోవడం లేదన్నారు. అలాగే ఇప్పుడు చంద్రబాబు కోట్లాదిమందిని మోసం చేస్తున్నారని, ప్రస్తుతం పచ్చి అబద్ధాలు చెబుతూ ఆచరణ సాధ్యం కాదని చెబుతూ కపట నాటకం ఆడుతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రజా ద్రోహం, ప్రజలకు పొడిచే వెన్నుపోటు ఎలా ఉంటుందో నీతి అయోగ్ సమావేశంలో స్పష్టం చేశారని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ అమలుకు పరిస్థితి లేదని, వృద్ధి రేటు 15 శాతం పెంచిన తర్వాత ఆలోచిస్తామని చెప్పడం దారుణమన్నారు. సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్ళుగా



చేసుకుని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన చేశారని పేర్కొన్నారు. కరోనా సమయంలో కూడా దేశంలో ఆదర్శంగా పాలన సాగించారని, అయితే ప్రస్తుతం చంద్రబాబు మాత్రం ఒంటి కన్ను నక్కల ఇప్పుడు హామీల గురించి మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ఇప్పటికే ఐదు లక్షల పింఛన్లు తొలగించారని, అధికారంలోకి రాకముందు విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పి రూ.19 వేల కోట్లు ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపారని ఆందోళన వ్యక్తం చేశారు. అన్నదాత సుఖీభవ కాస్త అన్నదాత అప్పో భవగా మారిపోయిందని ఎద్దేవా చేశారు. ఆడబిడ్డ నిధి పథకం ఆడబిడ్డ ఏడుపు పథకంగా మారిపోయిందని, చంద్రబాబు పాలనలో మద్యం ఏరులై పారుతోందని, రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా చంద్రబాబు పాలన సాగుతోందని పేర్కొన్నారు. ఆయన ఈ ఏడు నెలల పాలన అంతా వంచన, మోసం, దోపిడీతోనే సాగిందన్నారు. తాను సంపద సృష్టిస్తానని ఎన్నికల్లో చంద్రబాబు చెబితే అది లోకేష్ కోసమని జనం గుర్తించ లేక పోయారని, బాబు మాటలను గుడ్డిగా నమ్మి మోసపోయారని పేర్కొన్నారు. అందుకే ఇప్పుడు ప్రజల్లో చంద్రబాబు మీద తీవ్రమైన ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయని. రాష్ట్ర చరిత్రలో ఇంత తక్కువ కాలంలో వ్యతిరేకత ఎదుర్కొన్న ప్రభుత్వం ఏదీ లేదన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజల ముందుకు వెళ్లే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. ప్రజల కోపాగ్నిలో చంద్రబాబు ప్రభుత్వం భస్మం కాక తప్పదన్నారు. ఇక హిందూపురం నియోజకవర్గంలో అయితే మద్యం ఏరులై పారుతోందని, వైసిపి నాయకులు, మద్దతుదారులపై పోలీసులను అడ్డుపెట్టుకొని అక్రమ కేసులను బనాయిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రాజ్యాంగ పాలన సాగడం లేదని రెడ్ బుక్ రాజ్యాంగ పాలన సాగుతోందన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల్లో రాజకీయ నాయకుల పై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో ప్రజలు టిడిపి పార్టీకి భూస్థాపితం చేస్తారన్నారు.

## పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన బిజెపి కోర్ కమిటీ సభ్యుడు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం మండలం మిట్టమీద పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన. భారతీయ జనతా పార్టీ కోర్ కమిటీ కన్వీనర్ బొచ్చు లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయవరం గ్రామ పశు వైద్యాధికారి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గొర్రెలు మేకలు దూడలకి నట్టల గెట్టల నివారణ గేదెలకు గర్భకోశ వ్యాధులకు సంబంధించిన మందులను రైతులకు అందజేశారు ఈ కార్యక్రమంలో భూపతి పల్లి అసిస్టెంట్ రవళి రైతులు గొల్లమారి కాశీశ్వర్ రెడ్డి ఎలగొండ రాయుడు గొల్లమారి వెంకటేశ్వర్ రెడ్డి పొందువుల అంజిరెడ్డి పలువు రైతులు పాల్గొన్నారు

## పద్మవిభూషణ్ డాక్టర్ డి. నాగేశ్వర్‌రెడ్డికి డాక్టర్ ఏలూరి అభినందనలు

### నాగేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ ఏలూరి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం వైద్యరంగంలో విశేష సేవలు అందించిన డాక్టర్ డి. నాగేశ్వర్‌రెడ్డి గారికి పద్మవిభూషణ్ పురస్కారం లభించడం యావత్ తెలుగు ప్రజలకు గర్వకారణం అని ఆంధ్రప్రదేశ్ బీజేపీ నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు.. డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డికి పద్మవిభూషణ్ పురస్కారం లభించిన సందర్భంగా హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రిలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఏలూరి. మంచి హస్తవాసి ఉన్న వైద్యుడిగా పేరొందిన నాగేశ్వర్‌రెడ్డి గారికి ఈ గౌరవం దక్కినందుకు ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా వారికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. అలాగే గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగంలో వారు చేసిన పరిశోధనలు చరిత్రలో నిలిచిపోతాయని. సమాజానికి , దేశానికీ మరింత సేవ చేసేలా.. వైద్యరంగాన్ని మరింత బలోపేతం చేయడానికి వారి కృషి, పట్టుదల చాలా అవసరం అన్నారు. వైద్యంలో సరికొత్త ఆవిష్కరణలు, విద్య, పరిశోధన, రోగుల సేవలకు తన జీవితాన్ని నాగేశ్వర్ రెడ్డి అంకితం చేశారన్న ఏలూరి.. కరోనా సమయంలో డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, ఆయన బృందం వైరస్‌పై పోరాటంలో కీలకంగా వ్యవహరించిందని చెప్పారు. ఆ సమస్యల్లో కరోనా భారిన పడిన రోగుల్లో జీర్ణాశయాంతర సమస్యలపై చికిత్సలకు ప్రొటోకాల్‌ను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. గర్వించదగిన భారతీయుడిగా, తెలుగు నేల పుత్రుడిగా, ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సుకు తోడ్పడటానికి నాగేశ్వర్ రెడ్డి గారు మరింతగా కృషి చెయ్యాలని తాను కోరుకుంటున్నానని ఏలూరి రామచంద్రారెడ్డి ఈ సందర్భంగా తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న కోళ్ల వ్యాను ..!

### -ప్రమాదంలో మృతి చెందిన క్లీనర్ కె. వెంకటేష్.

ప్రజా భూమి,చంద్రగిరి:



మండల పరిధిలోని పూతలపట్టు – నాయుడుపేట జాతీయ రహదారి మామండూరు వద్ద ఆగి ఉన్న లారీని కోళ్ల వ్యాన్ ఢీకొని క్లీనర్ కే. వెంకటేష్ ( 52) మృతి చెందాడు. సోమవారం రాత్రి చంద్రగిరి మండలం మామండూర్ వద్ద హై వే లో రోడ్ ప్రక్కన ఆగిఉన్న లారీని కోళ్ల లోడ్ తో తిరుపతి వైపు వస్తున్న బొల్లోరా వాహనం వెనుకవైపు ఢీ కొట్టింది. కోళ్ల వ్యానుకు క్లీనర్ గా రామచంద్రపురం మండలం కూనేపల్లి గ్రామానికి చెందిన కవిలి వెంకటేష్, కోళ్ల వ్యాన్ లో ఇరుక్కుని అక్కడికి అక్కడే మృతి చెందాడు. చంద్రగిరి హై వే మొబైల్ వాళ్లు వెళ్లి చనిపోయిన వెంకటేష్ ను బయటకు తీసి తిరుపతి నుండి అంబులెన్సు ను పిలిపించి ఆస్పత్రికి పంపినారు. కోళ్ల వ్యాన్ డ్రైవర్ షణ్ముగం అతివేగం నడుపుతూ వేగాన్ని అదుపు చేయలేక ఆగి ఉన్న లారీని ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంతో జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ అంతరాయం అయింది. చంద్రగిరి సీఐ సుబ్బరామిరెడ్డి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.కే.వెంకటేష్ మృతదేహాన్ని అంబులెన్స్ వాహనంలో తిరుపతి మెడికల్ కళాశాలకు తరలించారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ ను చంద్రగిరి పోలీసులు క్లియర్ చేసి రాకపోకలను కొనసాగించారు. సంఘటన సంఘటన జరిగిన వెంటనే డ్రైవర్ షణ్ముగంపరారయ్యాడు.కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సుబ్బరామిరెడ్డి తెలిపారు.

## మిరప, బత్తాయి పంటలను పరిశీలించిన ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం అర్బన్ యందు మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మిరప, బత్తాయి పంటలను రైతులతో కలిసి పరిశీలించి వాటిలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు, మేలుకువల గురించి రైతులకు వివరించడం జరిగింది. తదుపరి రామచంద్రాపురం, మార్కాపురం అర్బన్ రైతు సేవా కేంద్రాల యందు గ్రామసభలు నిర్వహించి ప్రతీ రైతు తమ యొక్క ఆధారకార్డు, పొలం పాస్ బుక్, ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబైల్ తీసుకొని రైతుసేవా కేంద్రము లోని సిబ్బందిని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేపించుకోవలని తెలిపారు. అలానే రబీ 2024 యందు సాగు చేసిన ప్రతీ పంటను ఈ–పంటలో నమోదు చేపించుకొని, ఈ–కె.వై.సి చేపించుకోవలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం, మరియు అర్బన్ రైతుసేవాకేంద్రాల సిబ్బంది ఖైరున్, సుబ్బమ్మ మరియు ఆ గ్రామల రైతులు పాల్గొన్నారు.

## పనపాకం పాఠశాలలో జాతీయ రహదారుల భద్రతమాసఉత్సవాలు..!

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందుజాతీయ రహదారుల భద్రత మాస ఉత్సవాలు జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చంద్రగిరి మండల విద్యాశాఖాధికారి కె.భాస్కర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా రోడ్డు భద్రత విషయాలకు సంబంధించిన అవగాహన కలిగి ఉండాలని, 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు మాత్రమే వాహనాలు నడుపుటకు అర్హులని, 18 సంవత్సరాల లోపు విద్యార్థులు వాహనాలు నడిపినట్లు అయితే వారికి చట్టపరమైన శిక్షలు నమోదు అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. పురుషోత్తంరెడ్డి,రహదారుల భద్రత మేనేజర్ శ్యాం ప్రశాంత్ , ఇన్సిడెంట్ మేనేజర్ వినోద్ ,నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా క్యాబ్ స్టాఫ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గీత కులాలకు మద్యం దుకాణాల నోటిఫికేషన్ జారీ చేసిన ప్రొవిబిషన్,ఎక్సైజ్ శాఖ.

ప్రజాభూమి మార్కాపురం.



మార్కాపురం నూతన మద్యం పాలసీలో భాగంగా గీత కులాలకు సంబంధించిన మద్యం దుకాణాల నోటిఫికేషన్ ను జారీ చేసారని మార్కాపురం ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యం.వెంకట్ రెడ్డి తెలిపారు.మార్కాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మార్కాపురం మున్సిపాలిటిలో గౌండ్ల కులమునకు ఒక మద్యం దుకాణం,మార్కాపురం రూరల్ మండలంలో ఈడిగ కులమునకు ఒక మద్యం దుకాణం,మొత్తం 2 మద్యం దుకాణాలకు లైసెన్సుల జారీకి కసరత్తు ప్రారంభం అయ్యిందన్నారు.ప్రకాశం జిల్లాకి సంబంధించిన వ్యక్తులు మాత్రమే ఈ మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకొనుకుటకు అర్హులని, మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో గౌండ్ల కులముకు చెందినవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని అలాగే మార్కాపూర్ రూరల్ మండలంలో ఈడిగ కులముకు చెందినవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఒకే వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా పెట్టుకోవచ్చని అయితే ఒక్కో దరఖాస్తుకు రూ.2 లక్షలు చొప్పున నాన్ రిఫండబుల్ దరఖాస్తు రుసుము చెల్లించాలని వివరించారు. దరఖాస్తుదారులు తమకు సంబంధించిన సబ్ కాస్ట్ సర్టిఫికెట్ ను సమర్పించవలెనని తెలిపారు.ఈ రెండు మద్యం దుకాణాల దరఖాస్తులు మూడు విధాలుగా సబ్మిట్ చేయవచ్చని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.పూర్తి ఆన్ లైన్ విధానంలో డెబిట్,క్రెడిట్ కార్డులతో పాటు నెట్ బ్యాంకింగ్ పేమెంట్ పద్ధతి ద్వారా పూర్తి చేయవచ్చన్నారు.దరఖాస్తు కోసం %ఫ్త్రజూం://ఫ్త్రజూటంజూతీశీయవష్.ఎశీఎ% ద్వారా వివరాలు నమోదు చేయాలని,సబ్ మిషన్ తదుపరి పేమెంట్ మోడ్ వచ్చినప్పుడు బ్యాంకు కార్డ్స్ ద్వారా పని పూర్తి చేయవచ్చన్నారు.హైబ్రిడ్ విధానంలో వివరాలు నింపిన తరువాత సిఎఫ్ఎంఎస్ ద్వారా ఎస్ బి ఐ నుండి చలానా వినియోగించి దరఖాస్తును సబ్మిట్ చేయాలన్నారు.మూడో పద్ధతిలో డీడీ తీసుకుని నేరుగా రాష్టంలోని ఎక్సైజ్ స్టేషన్ కు వచ్చి అప్లికేషన్ పొందవచ్చని తెలిపారు.డీడీ నంబర్ ఆధారంగా ఎక్సైజ్ అధికారులు వెరిఫై చేసిన తదుపరి వారి రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుందన్నారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించామని, ఫిబ్రవరి 5 సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు.జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఈ ఫిబ్రవరి 7న లాటరీ తీసి లైసెన్స్‌లు ఇస్తామని తెలిపారు..

## విద్యార్థి వైష్ణవ రెడ్డి ఆవేదన పై స్పందించిన మంత్రి లోకేష్, జిల్లా కలెక్టర్, చంద్రగిరి ఎమ్మెల్యే...!

**సమాచారం అందిన అర్ధగంటలో సమస్య పరిష్కారానికి కృషి...**

**నేషనల్ టెస్ట్ ఏజెన్సీ(ఎన్ టి ఏ) వారు కండక్ట్ చేసిన జేఈఈ మెయిన్స్ అడ్మిట్ కార్డులో తప్పుగా పడ్డ విద్యార్థి పేరు...**

**ఎవిద్యార్థిసమస్యపైవారం రోజులుగా ఐఆన్ డిజిటల్ వద్ద నారాయణ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ పడిగాపులు...**

**-సహకరించాలనిమీడియాను ఆశ్రయించినవిద్యార్థి, విద్యార్థి తండ్రి..**

ప్రజాభూమి, చంద్రగిరి:



జేఈఈ మెయిన్స్ పరీక్ష ఎన్.టి.ఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) చేసిన తప్పిదాల కారణంగా ఒక విద్యార్థి ఎంట్రన్స్ ఎగ్జామ్ రాయలేకపోతున్నాను అంటూసోషియల్ మీడియాలో వచ్చిన కథనంపై స్పందించిన తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, చంద్రగిరి ఎంయల్ఏ పులివర్తి నాని సమాచారం అందిన 30 నుండి 45 నిమిషముల లోపు సమస్యకు పూర్తి పరిష్కారం దొరికినట్లు విద్యార్థి తండ్రి ఆనందం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే ఎం ఆర్ పల్లి నారాయణ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న ఆకుల కృష్ణారెడ్డి, రమాదేవిల కుమారుడు వైష్ణవ రెడ్డి అనే విద్యార్థి జేఈఈ మెయిన్స్ కొరకు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్నాడు. తప్పులు లేకుండా ఆన్లైన్లో నమోదు చేసినప్పటికీ అడ్మిట్ కార్డులో పూర్తి పేరు వేరొకరిది రావడంతో ఆవేదన చెందిన విద్యార్థి ఎన్ టి ఏ కు మెయిల్స్ ద్వారా ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. సమస్య పరిష్కరిస్తామని చెప్పిన ఎన్ టి ఏ చివరికి చేతులెత్తేసింది. ఎం ఆర్ పల్లి నారాయణ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ కు ఈ సమాచారాన్ని మొత్తం వివరించారు. ప్రిన్సిపాల్ హోదాలో ఆయన కూడా పలుమార్లు మెయిల్స్ చేయడం ఫోను ద్వారా వారితో మాట్లాడడం జరిగింది. మంగళవారం ఉదయం 6 గంటలకు చెర్లోపల్లి బైపాస్ వద్దగల ఐ ఆన్ డిజిటల్ వద్ద సిబ్బందిని విద్యార్థిని భవిష్యత్తు కొరకు మరోసారి కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థి, విద్యార్థి తండ్రి ప్రయత్నించారు. ప్రయోజనం లేకపోవడంతో మీడియానుఆశ్రయించారు.వారి వద్ద వివరాలను సేకరించి సోషల్ మాధ్యమాలలో షేర్ చేయడం జరిగింది. అంతేకాకుండా మీడియా వారు విద్యార్థికి న్యాయం చేయాలనే మంచి ఉద్దేశంతో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నానికి సోషల్ మీడియా ద్వారా సమాచారం అందించారు.సమాచారం అందిన 30 నుండి 45 నిమిషముల లోపు అందరూ ఒక్కసారిగా స్పందించారు. కలెక్టర్ ఎమ్మెల్యే స్వయంగా విద్యార్థి తండ్రి తో ఫోన్లో మాట్లాడారు. వివరాలు తెలుసుకున్న మంత్రి లోకేష్ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారికి ఫోను ద్వారా మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించారు. ఒక ఉన్నత అధికారి ఒకరిని చెర్లోపల్లి ఐఆన్ డిజిటల్ వద్దకు పంపించారు. బాధితులతోపాటు ఐ ఆన్ డిజిటల్ వారి వద్దకు చేరుకుని వారి సమస్యను వెంటనే పరిష్కరించారు. మధ్యాహ్నం 3 గంటలకు జరుగునున్న జేఈఈ పరీక్షకు ఒంటిగంటకు లోనికి అనుమతించారు. ఐ ఆన్ డిజిటల్ వారు ప్రత్యేకంగా విద్యార్థి పేరు పెట్టి పిలిచి లోనికి అనుమతించారు. విద్యార్థి తండ్రి సంతోషం వ్యక్తపరుస్తూ సమాచారం అందిన వెంటనే అధికారులను అప్రమత్తం చేసి ఐ ఆన్ డిజిటల్ సెంటర్ కి పంపి విద్యార్థిని జేఇఇ మెయిన్స్ రాసేందుకు ఏర్పట్లు చేయించిన ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు.

## చప్పిడి రామకృష్ణారెడ్డి కుటుంబానికి ఎంపీ అవినాష్ రెడ్డి పరామర్శ





ప్రజాభూమి, పులివెందుల(లింగాల)

లింగాల మండలం చిన్నగుడాల గ్రామానికి చెందిన వైయస్సార్ సిపి నాయకుడు చప్పిడి రామకృష్ణా రెడ్డి గత నెల రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మంగళవారం చిన్నకుడాల గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించా రు. రామకృష్ణారెడ్డికి భార్య విమలమ్మ కుమార్తె పూజితలు ఉన్నారు ఈ సందర్భంగా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి రామకృష్ణారెడ్డి మృతికి గల కారణా లపై విమలమ్మను అడిగి తెలుసుకున్నారు.అధైర్య పడవద్దు తాము న్నామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అంబకపల్లె బాబు రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, నాగేంద్ర నాథ్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, శంకర్ రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లీనరీ సమావేశాలు విజయవంతం చేయండి

ప్రజాభూమి, వేంపల్లె



జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజును మంగళవారం పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ కడప విమానాశ్రయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలపై ఆయనతో చర్చించారు. మార్చి 12,13,14, తేదీల్లో మూడు రోజుల పాటు పీఠాపురంలో జరుగు ప్లీనరీ సమావేశాల గురించి కూడా చర్చించారు. అధిష్టానం ఆదేశాల మేరకు అందరూ పని చేయాలని సూచించారు. ప్లీనరీకి సంబందించి కార్యకర్తలు, అభిమానులను భారీగా సమీకరించి విజయవంతం అయ్యేందుకు కృషి చేయాలని శ్రీనివాసరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు నాగ మల్లికార్జున, మైదుకూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు లక్ష్మి భారత్, గోపీకృష్ణ పాల్గొన్నారు.

## రేపు ఎన్ వై కే, దీక్షా స్వచ్ఛంద సేవ సంస్థ సంయుక్తంగా బ్లాక్ లెవల్ క్రీడపోటీలు.

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం బుధవారం నెహ్రూ యువ కేంద్రం మరియు దీక్ష యువజన స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు బ్లాక్ ప్రతినిది సంస్థ అధ్యక్షులు శ్రీధర సాయి సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో వాలీబాల్, కబడ్డీ, స్లో సైక్లింగ్, రన్నింగ్ వంటి క్రీడలను క్రీడాకారులకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గెలుపొందిన విజేతలకు స్పోర్ట్స్ కిట్, సర్టిఫికెట్స్, మెడల్ లు ముఖ్య అతిథులతో విజేతలకు అందజేయడం జరుగుతుంది అని తెలిపారు.

## ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

ప్రజా భూమి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలం సి.కె. పల్లి పంచాయతీ కాలేపల్లి గ్రామంలో మంగళవారం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ కుప్పం బాదురు, నాబార్డ్ వారి సౌజన్యంతో సంయుక్తంగా ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ లిటరరీ కౌన్సిలర్ తిరుపతి రీజన్ జయ శేఖర్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సులో అనేక పొదుపు విషయాలు మన ఇంటిలో పొదుపు చేసే విధానాలు బ్యాంకుల ద్వారా పొదుపు విధానాలు, బ్యాంకులో అకౌంట్ దారులు నామిని విధానం, కేంద్ర ప్రభుత్వం అందించే బీమా పథకాలు, సమాజంలో జరిగే సైబర్ క్రైమ్, పలు అంశాలపై పూర్తిస్థాయిలో తెలియజేశారు. ముఖ్యంగా మనము పొదుపు చేసే ప్రతి రూపాయి మనకు ఏదో ఒక అత్యవసర సమయంలో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఫోన్ పే, గూగుల్ పే విషయాలలో జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ బి. రాములు సంఘమిత్రలు మునీశ్వరి మహిళా సంఘం లీడర్లు, సభ్యులు గ్రామస్తులు, పాల్గొన్నారు






## మైనార్టీ కళాకారులు పద్మ అవార్డులకు అర్హులు కారా!?

### కళా రంగంలో సైతం మైనార్టీల పట్ల వివక్షత చూపిన డబల్ ఇంజన్ సర్కార్

### పిసిసి అధికార ప్రతినిధి, డిసిసి అధ్యక్షుడు షేక్ సైదా

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం రాష్ట్రంలో ప్రకటించిన పద్మ అవార్డులలో ఒక్కటి కూడా మైనార్టీ కళాకారుడి పేరు పంపించక పోవడం, కూటమి ప్రభుత్వం.మైనార్టీ .పేరునుప్రతిపాదించకపోవడం చాలాబాధా కరమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రకాశం జిల్లా డిసిసి అధ్యక్షుడు షేక్ సైదా అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను ప్రకటించిన సందర్భంగా మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆ కారణంగానే తమ ఆరాధన కార్యక్రమాల్లో ఎన్ని కష్టాలు ఎదురైనా, ఆకిలి దప్పులకు గురికావాల్సి వచ్చినా, వెనుకంజ వేయకుండా ముందుకే సాగిపోతూ ఉంటారని చెప్పారు.యవ్వనంనుంచి వృద్ధాప్యం వరకు ప్రభుత్వవివిధ.పథకాలపై .వివిధకళారూపాలలో రాష్ట్ర,జాతీయ స్థాయిలో ప్రదర్శనలు. ఇచ్చి కళలకే జీవితం అంకితం చేసిన మైనార్టీ కళాకారులు మీ దృష్టికి రాలేదా. వారికి పద్మ అవార్డు అందుకునే అర్హత లేదా అంటూ రాష్ట్ర ప్రభుత్వం పై షేక్ సైదా మండిపడ్డారు. రాష్ట్రంలో ఎంతో మంది మైనార్టీ కళాకారులు న్నారని,వారికళాసేవలు గుర్తించడంలో ఎందుకుప్రభుత్వాలు విఫలమవుతున్నాయో ప్రతి మైనార్టీ యువత ఆలోచించు కోవాల్సిన తరుణం అసన్న మైందన్నారు. గమ్యం కంటే సాధనే ఉత్తమమని నమ్మి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి లలో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి, విశిష్ట సేవలు అందించి ప్రజలచే మన్ననలు పొంది రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు పొందిన కళాకారుల కు పద్మశ్రీ అవార్డు అందుకునే అర్హత లేదా అంటూ.. ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చిత్రలేఖన, నటన, రచన, రంగస్థల దర్శకత్వం వంటి రంగాలలోని కళాకారులను గుర్తించి పలు ఐఏఎస్ అధికారులు ఇచ్చిన ప్రశంసా పత్రాలకు విలువ లేదా, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డాక్టర్.సి. నారాయణ రెడ్డి, సినీ ప్రముఖులు కళాకారుడిని గుర్తించి చేసిన సన్మానాలు,సత్కారాలకు కూటమి ప్రభుత్వం గౌరవించాల్సిన అవసరం లేదా.అంటూ ఆయన అవార్డుల విషయంలో ప్రభుత్వాన్ని తప్పు పట్టారు. పద్మశ్రీ అవార్డులు ప్రకటించక ముందే సంబంధిత శాఖ రాష్ట్ర అధికారులు ఎందుకు గుర్తించని ఆయన నేరుగా ఘాటుగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## హెల్త్ పెన్షనర్ల ఆరోగ్య పరీక్షలు

ప్రజా భూమి ముద్దనూరు



మండల పరిధిలో వివిధ గ్రామాలలో ప్రభుత్వం నుండి హెల్త్ పెన్షన్స్ పొందుతున్న 16 మందిని మంగళవారం డాక్టర్లు, వారి ఆరోగ్య స్థితిగతులను పరిశీలించారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం కడప నుండి ఇరువురు డాక్టర్లు వెంకట భరత్, డాక్టర్ సూర్య నాయక్, అలాగే స్థానిక పి హెచ్ సి డాక్టర్ శ్రీకాంత్ తమ సిబ్బందితో వెళ్లి పెన్షన్ పొందుతున్న వారి ఇంటి దగ్గరకు వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. శెట్టి వారి పల్లె పంచాయతీలో 5, యమ వరం పంచాయతీలో 3, కే తిమ్మాపురం పంచాయతీలో 4, మేజర్ పంచాయతీలో 4, మొత్తము 16 మందిని ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి కే వీరభద్రుడు, పి హెచ్ సి సూపర్వైజర్ శ్రీనివాసులురెడ్డి సంబంధిత పంచాయతీ కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్లు మహిళా పోలీసులు ఉన్నారు.

## కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక

ప్రజాభూమి పోరుమామిళ్ల




మండల కేంద్రమైన పోరుమామిళ్లలోని శ్రీ శక్తి భవనంలో ఎంపీడీవో రమణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు తమ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పోరుమామిళ్ల ఈవో రవిశంకర్ రెడ్డి, కొత్రపాటి పల్లె కార్యదర్శి ఆర్ సి ఓబులేసులను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా గంప వెంకటసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శిగా నేతాజీ సుందర్ సుకుమార్, గౌరవ సలహాదారుగా రాజీవ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా నారాయణ బాబు, కే రవి కిషోర్, మహిళా అధ్యక్షురాలుగా వెంకటలక్ష్మి, సరిత, కార్యదర్శులుగా అశోక్ కుమార్ రెడ్డి, శ్రవణ్ కుమార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సెలవులో ఎంపీడీవో ముకుందా రెడ్డి

ప్రజా భూమి ముద్దనూరు

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో ముకుందా రెడ్డి, జనవరి 27 నుండి 31 తేదీ వరకు సెలవుపై వెళ్లినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. అలాగే వారం రోజులపాటు ఇన్చార్జి గా వివో పి ఆర్ డి, వీరభద్రుడు, బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు.



## ముఖ్యమంత్రితో బొడ్డే వెంకటరమణ నాయుడు భేటీ

ప్రజా భూమి ఒంటిమిట్ట:

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు చింతరాజు పల్లి సర్పంచ్ ప్రతినిధి బొడ్డే వెంకటరమణ నాయుడు మర్యాదపూర్వకంగా భేటీ మండలంలోని పలు రాజకీయాల అంశాలపై చర్చించారు బొడ్డే రమణ కి త్వరలో నామినేటెడ్ పదవి ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండండి
## ప్రజల్లో అవగాహన కల్పించిన సీఐ బాబు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాలతో సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు మండలంలోని వెలుగు పల్లి గ్రామంలో మంగళవారం ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు నేతృత్వంలో ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని దినదిన వారిగా సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలన్నారు కుటుంబ సభ్యులకు, స్నేహితులకు సైబర్ నేరాలు గురించి తెలపాలని చదువుకోని వారు, చదువుకున్న వాళ్లు కూడా ఇద్దరు, సైబర్ నేరగాళ్ల చేతిలో తరచూ మోసపోతున్నారని కొరియర్ పేరుతో మోసాలు, చైల్డ్ ఫోర్నో గ్రఫీ డిజిటల్ ఓటిపి మోసాలు, లోన్ యాప్, లాటరీల పేరుతో మోసాలు డెబిట్ కార్డ్ 10 లక్షలు పెట్టుబడి పెడితే, 10 కోట్లు ఇస్తామని వీడియో కాల్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్ తదితల సైబర్ నేరాలపై అవగాహన కల్పించామన్నారు తక్షణమే సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ ను కలిసిన టిడిపి నాయకులు
## పార్టీకి నష్టం చేసే వారిపై త్వరలో వేటు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండల టిడిపి నేత మండల అధ్యక్షుడు గజ్జల నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ గారి కి రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం లో జరుగుతున్న అలజడులు గురించి వివరించారు.నారా లోకేష్ స్పందించి పార్టీ కి నష్టం చేసే వారికి తొందర లో తగిన చర్యలు తీసుకుంటామని గజ్జల నరసింహ రెడ్డి కి మరియు మండల నాయకులు కు క్లుప్తంగా వివరించారు.మంగళగిరి లోకేష్ గారి నివాసం లో మండల అధ్యక్షులు గజ్జల నరసింహ రెడ్డి.క్లస్టర్ ఇంచార్జి ఎస్ వి రమణ, రాజంపేట అసెంబ్లీ.బి.సి సెల్ అధ్యక్షుడు.యం.వి రమణ . ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు. ఒంటిమిట్ట తెలుగు దేశం పార్టీ కమిటీ అధ్యక్షులు పత్తి సుబ్బారాయుడు. యం.పి టి సి .సుంకేసుల భాష.చింతరాజుపల్లి సర్పంచ్ ప్రతినిధి బొడ్డే వెంకటరమణ.తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మోలాలి. చల్లా రోశయ్య ,తుది తరులు కలిసి రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం సమస్యలు గురించి వివరించారు.

## మాంసం విక్రయం, జంతువధశాలలోనె జరగాలి :సీఐ దస్తగిరి

ప్రజా భూమి ముద్దనూరు



15వ ఆర్థిక సంఘ నిధులతో గతంలో ఉన్న జంతు వదశాలను సర్వాంగ సుందరంగా నిర్మాణం జరిగింది. మంగళవారం సీఐ దస్తగిరి పరిశీలించారు. అనంతరం ఆయన ఇకనుంచి మేజర్ పంచాయతీలో మాంసం విక్రయించే ప్రతి ఒక్కరు జంతువదశాలలోనే విక్రయించాలన్నారు. ప్రస్తుతం జంతువద శాలలో సదుపాయాలు బాగున్నాయని, అలాగే ఇతర పక్షులు జంతువులు లోపలికి రాకుండా, దుమ్ము దూళి పడకుండా, గాలి వెల్తురు వచ్చేందుకు సదుపాయంగా ఉందన్నారు. ఇందులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల ఎవరు ఏ జంతువు మాంసాన్ని విక్రయిస్తున్నారో తెలిసిపోతుంది అన్నారు. త్వరలో ఆ ఏర్పాటు కూడా చేయనున్నట్లు తెలిపారు.

## గ్రామ సచివాలయం వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న కూటమి

### సర్కార్ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



గ్రామ సచివాలయ వ్యవస్థను భ్రష్టు పట్టించనున్న కూటమి సర్కార్ అని పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాజీ ప్రభుత్వ సలహాదారు పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ఏపీ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బాపూజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం .ఒకేసారి ఒక లక్ష 40 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసిన నిరుద్యోగ యువతకు అవకాశాలను కల్పించిన ఘనత దేశం చరిత్రలోనే వైయస్ జగన్మోహనరెడ్డికి దక్కుతుందని అలాగే చెప్పిన మాట ప్రకారం మూడు సంవత్సరాల్లో వారి ఉద్యోగా లను పర్మినెంట్ చేస్తానని చెప్పి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో 15004 గ్రామ సచివాలయం ఏర్పాటు చేసి సామాన్య ప్రజలకు కూడా ప్రభుత్వ పరిపాలన అందుబాటు లో ఉండే విధంగా. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మండలం ఆఫీసుకు ఆర్డిఓ ఆఫీస్ కు కలెక్టర్ ఆఫీసుకు పోకుండా గ్రామ సచివాలయం లోనే 536 రకాల సేవలను అందుబాటులోకి తేవడం ఒక సచివాలయం లో 11 నుండి 13 మంది వివిధ శాఖలకు చెందిన ఉద్యోగస్తు లను నియమించడం జరిగింది. సచివాల యాలు. రైతు భరోసా కేంద్రాలు. ఆరోగ్య కేంద్రాలు. డిజిటల్ లైబ్ర రీలు. పాల సేకరణ కేంద్రాలు. పక్క భవనాలతో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి పూర్తి చేయడం జరిగిం దని అందువల్ల సామాన్య ప్రజలకు కూడా మండల స్థాయి. డివిజన్ స్థాయి. జిల్లా స్థాయి. ఆఫీసులకు పోకుండా సామాన్య ప్రజలకు సచివాల యంలోనే వారి పనులు జరుగుచుండేవని. అలాగే భూముల రిజిస్ట్రేషన్ లో బస్సు రైలు. విమానం. ప్రయా ణం చేసే వారికి ఆన్లైన్ ద్వారా పొందే అవకాశం వచ్చి ఉండేదని. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత సూపర్ సిక్స్ అమలు చేయక పోగా గత ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను పూర్తిగా రద్దు చేయడం జరిగింది. ఇప్పుడు గ్రామ సచివాలయాలను ఏ.బి.సి. లాగా విభజించి ప్రస్తుతం పని చేస్తున్న సిబ్బందిని తగ్గించడం జరుగుతున్నదని ఇందువల్ల 40,000 మంది సచివాలయ సిబ్బంది భవిష్యత్తు భరోసా లేకుండా పోతున్నదని వీరందరూ బిటెక్. ఎంటెక్. పీహెచ్డీ. పీజీ. లు చేసినవారే ఇప్పుడు వారం దరూ ఆందోళనకు గురి అవుతున్నారని కావున గత ప్రభుత్వం ఎంత మంచి పని చేసినా ఈ ప్రభుత్వం ఆ వ్యవస్థలను రద్దు చేయడం జరుగుచున్నదని ఇప్పుడు కూటమి ప్రభుత్వం చెప్పింది ఒకటి చేసేది ఒకటిగా సచివాలయ సిబ్బందికి. ప్రజలందరికీ అర్థమవుతున్నది. ఉద్యోగాలు పొందిన సచివాలయం సిబ్బంది చాలా మంది ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేశారని అలాగే ప్రభుత్వపథకాలు పొందుతున్న వారు కూడా చాలా మంది వైయస్సార్ పార్టీకి ఓట్లు వేయలేదని ఇప్పుడు అనుకుని బాధపడుతున్నారని ఆయన అన్నారు.

## ప్రభుత్వ విద్యను ప్రమాదంలోకి నెట్టవద్దు : ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



సంస్కరణల పేరుతో ప్రభుత్వ ప్రాథమికవిద్యను ప్రమాదపుటంచుల్లోకి నెట్టవద్దని ఎస్టీయు రాష్ట్రఅదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి కోరారు. మంగళవారం కలసపాడులో నిర్వహించిన ఒక కార్యక్రమంలో రమణారెడ్డి మాట్లాడుతూ,గత ప్రభుత్వం చేపట్టిన పాఠశాలల విలీనప్రక్రియకు సంబంధించిన జివో నెంబరు 117ను రద్దు చేయాలని ఉపాధ్యాయసంఘాలు డిమాండ్ చేయగా,అందుకు స్పందించిన ప్రస్తుత ప్రభుత్వం ఆ జివోను రద్దు చేసి, మెరుగైన వ్యవస్థను అందుబాటులోకి తెస్తామనడంను ఆహ్వానిస్తున్నామన్నారు.కానీ ఉన్నతాధికారులు సంఘాలతో చర్చలు జరిపే సంధర్భంలో చేసిన ప్రతిపాదనలకు భిన్నంగా కసరత్తు ప్రారంభించినట్లు వార్తలు వస్తున్నాయన్నారు.పంచాయితీ పరిధిలోని 3 కి.మీ దూరంలోని పాఠశాలల యందలి 3,4,5 తరగతులను కొత్తగా ఏర్పాటు చేయబోతున్న ఆదర్శ ప్రాథమిక పాఠశాలలకు తరలించడం వలన ఆయా గ్రామాలలోని విద్యార్థులు ప్రభుత్వవిద్యకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు.ట్రాన్స్ పోర్టు అలవెన్సు ఇచ్చినా ఎలాంటి ఉపయోగం లేదన్నారు.ప్రతి పంచాయితీలో ఒక ఆదర్శ ప్రాథమికపాఠశాల ఏర్పాటు చేసి, తరగతికి ఒక ఉపాధ్యాయుడు, మౌళిక వసతులు కల్పించాలే తప్ప పక్క గ్రామాలలోని స్కూళ్లలో 3,4,5 తరగతులను లేకుండా చేయడం సమంజసంగా లేదన్నారు.దీని వలన ఏకోపాధ్యాయ పాఠశాలలు పెరిగి విద్యాప్రమాణాలు పడిపోయే అవకాశం ఉందన్నారు.ఈ విధంగా చేయడం వలన డ్రాపవుట్స్ పెరిగే అవకాశం ఉందన్నారు.ప్రతి పాఠశాలలో 1 నుండి 5 తరగతులు ఉన్నపుడు మాత్రమే గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు ప్రాథమికవిద్యను అభ్యసించే అవకాశం ఉంది.అదే విధంగా 3 కి.మీ ల పరిధిలో ప్రాథమికోన్నత పాఠశాల లేదా హైస్కూల్ లేనపుడు వాటిని కొనసాగించడమా లేక హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేయాలే తప్ప మూసివేస్తామనే ప్రతిపాదనలు విరమించుకోవాలన్నారు. ఒకవేళ కొనసాగించినా ఎస్జీటీలతో బోధన గావిస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు.75 మందికి పైబడిన ఉన్నత పాఠశాలలకు హెచ్.యం పోస్టు ఇచ్చి,120 మంది ఉంటేనే ప్రాథమిక పాఠశాలలకు హెచ్.యం పోస్టు ఇస్తామనడం సరికాదన్నారు.ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి, ప్రభుత్వ పాఠశాలలను అథఃపాతాళానికి నెట్టివేసేలా ఉన్న జివో నెంబరు 117 రద్దు సవరణలపై పునరాలోచించి,ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక అధికారి కృషి చేయాలి

### ఎమ్మెల్యే డా.దాసరి సుధ

ప్రజాభూమి పోరుమామిళ్ల :






పోరుమామిళ్ళ నందు మంగళవారం జరిగిన మండల సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు శ్రీమతి డా.దాసరి సుధ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్క అధికారికి సహకరించాలని పిలుపునిచ్చారు.ముందుగా శాఖల వారీగా అధికారులు తమ శాఖలు పరిధిలో జరుగుతున్న శాఖాపరమైన పనులు గురుంచి వివరించడం జరిగింది. తర్వాత ఎమ్మెల్యే శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గురుంచి ఆరా తీయడం జరిగింది. శాఖల వారీగా ప్రజా ఫిర్యాదుల గురుంచి సమీక్ష చేయడం జరిగింది. తర్వాత ఎమ్మెల్యే కొన్ని ముఖ్యమైన సూచనలు అధికారులకు చేయడం జరిగింది. రాబోవు వేసవి కాలం లో ఎక్కడ కూడా తాగు నీటికి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించడం జరిగింది. ప్రతి రైతు సేవా కేంద్రం లో యూరియా మరియు ఇతర ఎరువులు అందుబాటులో ఉంచి ఎక్కడ కూడా ఎరువుల కొరత లేకుండా చూడాలని వ్యవసాయ అధికారులను ఆదేశించడం జరిగింది. ప్రతి ఒక ఉపాధి కార్డు దారుడుకి వంద రోజుల పక్క పని దినాలు పని కల్పించాలని ఉపాధి పథకం అధికారులను ఆదేశించడం జరిగింది. ఎక్కడ కూడా సీజనల్ వ్యాధులు రాకుండా పలు జాగ్రత్తలు పాటించాలని వైద్య శాఖ అధికారులకు సూచించడం జరిగింది. రెవిన్యూ సదస్సులో భాగంగా గ్రామాల వారీగా రెవెన్యూ శాఖ కు ఎన్ని పిర్యాదులు వచ్చాయి వాటి పరిష్కారం ఎంత వరకు వచ్చింది అని ప్రతి అర్జిదారుడు సమస్య ను వెంటనే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. పంచాయతీ రాజ్ శాఖ తరుపున జరుగుతున్న పనులు గురుంచి తెలుసుకొని మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది.

చివరగా ప్రతి శాఖ అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ యం.పి.పి .సి.బాషా, జడ్.పి.టి.సి ముత్యాల ప్రసాద్, వైస్ యం.పి.పి రాజశేఖర్, సర్పంచ్ లు చిత్తా రవిప్రకాష్ రెడ్డి, రమణా రెడ్డి, వీరభద్రయ్య, వివిధ పంచాయతీ సర్పంచులు, యం.పి.టి.సిలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కాశీ మహా పాదయాత్ర

ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)

కసనూరు నుంచి ఫిబ్రవరి 01 తేదీన కాశీ మహా పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు శివయ్య గారి సాంబ శివారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ కాశి మహా పాదయాత్ర దాదాపుగా 45 రోజులపాటు కొనసాగు తుందని ఆయన వివరించారు. ఈ పాదయాత్ర పులివెం దులలో ప్రారంభమై ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ,మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల మీదుగా కొనసాగుతుందని ఆయన వెల్లడించారు .ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు, తెలంగా ణలోని హైదరాబాద్, ఆదిలాబాద్, మహారాష్ట్రలో ని నాగపూర్ , మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ మీదుగా కొనసాగుతుందన్నారు. ప్రపంచ శాంతి కోసం అందరూ బాగుండాలని ఈ పాదయాత్ర చేపట్టినట్లు ఆయన తెలిపారు. పాదయాత్రలో పాల్గొనదలచిన వారు9704288772 అనే నెంబర్ కు సంప్రదిం చాలని ఆయన కోరారు. ఆసక్తి కలిగిన వారు ఈ పాదయాత్రలో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు.

## తెలుగుదేశం ప్రభుత్వం సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్
### కాంగ్రెస్ పార్టీ నాయకులు వేలూరు శ్రీనివాస్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



తెలుగుదేశం ప్రభుత్వం సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్అయింది అని కాంగ్రెస్ పార్టీ నాయకులు వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం రూ.14 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని చెప్పింది మీరే అన్నారు.కూటమిని గెలిపిస్తే 100 రోజుల్లో గాడిన పెడతామని చెప్పడం జరిగిందన్నారు.పార్టీ గెలిచాక హామీలపై మడతపేచీ పెట్టడం ఎంతవరకు సమంజ సం అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రం అప్పుల్లో ఉందని సాకులు వెతకడం మాని ప్రజలకు మేలు జరిగే విధంగా కూటమి ప్రభుత్వంచూడాలన్నారు.పథకాల అమలుపై కూటమి ప్రభుత్వందృష్టి పెట్టాలన్నారు. రాష్ట్ర దీనస్థితిపై ప్రధాని మోడీని నాయకులు పట్టు పట్టాలన్నారు. పథకాలకు కావా ల్సిన నిధులు ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని అడగా లన్నారు.గతంలో ఆర్థిక అరాచకంపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే టిడిపి లక్ష్యం
## ప్రజా దర్బార్ లో మంత్రి సవితమ్మ, భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయం ఈ మేరకు మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం లో నిర్వహించిన గ్రీవెన్స్ – ప్రజా వేదిక కార్యక్రమం లో రాష్ట్ర మంత్రి సంజీవరెడ్డి సవితమ్మ, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, మంగళవారం పాల్గొ న్నారు. ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూల నుంచి తరలివచ్చిన వివిధ వర్గాల ప్రజలతో మమేకమై, వారి సమస్యలను స్వయంగా వారు అడిగి తెలు సుకున్నారు. వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలు ఇచ్చిన ఆర్జీలను పరిశీలించి సమస్యలను పరిష్క రించే విధంగా చరవాణిలో సంబంధిత అధికారుల తో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరింపజే యాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతిక్షణం ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగాకూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని వారు తెలిపా రు. అనంతరం అక్కడికి వచ్చిన ప్రజలు ఇచ్చిన అర్జీలను వారు స్వీకరించారు.



ప్రజాభూమి | సత్యసాయి, అనంతపురం

# దేవాలయంలో షెడ్డు నిర్మాణానికి వితరణ

## -రూ.లక్ష అందజేసిన కొండూరు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని పాండురంగ నగర్ లో వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయంలో షెడ్డు నిర్మాణానికి వైకాపా నేత కొండూరు వేణుగోపాల్ రెడ్డి వితరణ గావించారు. మంగళవారం ఆలయ ఆవరణలో అల్పాహార సమయంలో వర్షం కారణంగా ఇబ్బందులు పడుతున్న వందలాది మంది అయ్యప్పల సమస్య పరిష్కారం కొరకు దేవాలయం లో జరుగుతున్న షెడ్ నిర్మాణానికి ఆయన లక్ష రూపాయలను ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా కొండూరు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, వందలాది మంది అయ్యప్ప ల సమస్య తీర్చే అవకాశం భగవంతుడు తనకు కల్పించడం మంచి అవకాశం గా భావిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా షెడ్డు నిర్మాణానికి విరాళాన్ని అందజేసిన కొండూరు వేణుగోపాల్ రెడ్డిని ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కొటిపి హనుమంత రెడ్డి, అయ్యప్ప మందిర్ ట్రస్ట్ అధ్యక్షులు ఏం బి బాలచంద్ర, కార్యదర్శి మేడం వరప్రసాద్, కోశాధికారి కట్టా రమేష్, ఉపాధ్యక్షులు ఎన్ బి కే రమేష్, డైరెక్టర్ బి జి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ రెప్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ఆంధ్రప్రదేశ్ మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్ హిందూ పురం శాఖ నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో గత ఏడాదికి సంబంధించిన ఆర్థిక వ్యవహారాలు, యూనియన్ కార్యకలాపాలు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులుగా రామ్మోహన్, హరికృష్ణ, కార్యదర్శిగా ఎం.రామ్మూర్తి, సంయుక్త కార్యదర్శులుగా వాసిమ్, లోకేష్, కోశాధికారిగా మునీర్, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్ మూర్తి, మహబూబ్ బాషా, ఇర్ఫాన్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, మెడికల్ రిప్రజెంటేటివ్ లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వపరంగా అందాల్సిన సౌకర్యాలను అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# తేరు షెడ్డు కోసం భవనాన్ని కేటాయించాలని వినతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన పేట వెంకట రమణ స్వామి దేవాలయం తీరు నిలబెట్టేందుకు అవసరమైన భవన సముదాయాన్ని కేటాయించాలని ఆలయ కమిటీ ప్రతినిధులతో పాటు టిడిపి నాయకులు తహసిల్దార్ వెంకటేష్ ను కోరారు. ప్రస్తుతం నూతనంగా తేరును నిర్మిస్తున్న నేపథ్యంలో ఆ తీరును నిలబెట్టేందుకు పాత టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డిఈ రమేష్ కుమార్, కౌన్సిలర్ రాఘవేంద్ర, టిడిపి నాయకులు తదితరులు తహసీల్దారులు కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ హామీ ఇచ్చినట్లు టిడిపి నాయకులు తెలిపారు.

# నిర్ణీత సమయంలో నిత్యావసర వస్తువులు పంపిణీకి చేయాలి

## - దీపం-2 పథకం క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాలి

## - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశం

ప్రజాభూమి, అనంతపురము

జిల్లాలోని అందరు సిఎస్డిటీలు కూడా అన్ని ఎండియు వాహనములు నిర్ణీత సమయంలో నిత్యావసర వస్తువులు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా స్థాయి పౌర సరఫరా శాఖ సమన్వయ కమిటీ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. మండల పరిధిలోని ఎఫ్పీ షాపులను, పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీలను క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలన్నారు. అలాగే పిడీఎస్ బియ్యం పక్క దారి పట్టకుండా నిఘా ఉంచి, పక్కదారి పట్టిస్తున్న వారి పైన 6ఏ (సిక్స్-ఏ) కేసులు నమోదు చేయాలన్నారు. దీపం-2 పథకం క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాలన్నారు. అలాగే గ్యాస్ సిలిండర్ సరఫరా చేసే సమయంలో సరఫరా వ్యక్తులు అదనపు చార్జీలు వసూలు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలా ఎవరైనా వసూలు చేస్తే వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత గ్యాస్ ఏజెన్సీల యొక్క లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నప్పుడు తూకంలో ఎటువంటి తేడా రాకుండా తగు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి రేషన్ షాప్ లకు బియ్యం సరఫరా చేసేటప్పుడు, రేషన్ షాప్ నుంచి రేషన్ కార్డు దారునికి పంపిణీ చేయునప్పుడు తూకంలో ఎటువంటి తేడా లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ లో ఉన్న వెయ్ బిడ్జెస్ రేపేరి చేయించి సక్రమంగా పని చేయుటకు, డిపో మేనేజర్, పౌర సరఫరా శాఖ వారు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రమేష్ రెడ్డి, సిఎస్డిటీలు, ఎండియు వాహన అధ్యక్షుడు, ఎఫ్పీ షాపు డీలర్ సంఘం అధ్యక్షుడు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చార్జీల పెంపును విరమించు కోవాలి

## "సంపదను సృష్టిస్తా" అన్న ముఖ్యమంత్రి ప్రజల ఆస్తులకు కన్నం వేస్తారా?

## కూటమి ప్రభుత్వానికి రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు

## డా.పోతుల నాగరాజు డిమాండ్

ప్రజాభూమి, అనంతపురము



రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేషన్ ధరలు పెంచి ప్రజలపై భారం వేయడం సరైంది కాదని, వెంటనే రిజిస్ట్రేషన్ చార్జీల పెంపును విరమించుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా.పోతుల నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, ఆ హామీలను అమలు చేసి.. ప్రజలకు మెరుగైన పాలన, పారదర్శకతో కూడిన, బాధ్యత కలిగిన ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు అందుబాటులో ఉండేలా ఉంటుందని భావించి ప్రజలు మిమ్మల్ని (కూటమికి) నమ్మి అధిక మెజారిటీతో అధికారంలోకి తెచ్చారు. అలాంటి నమ్మకాన్ని ఎలా వమ్ము చేస్తారు? మీకు ఉన్న అనుభవంతోనూ, కేంద్ర ప్రభుత్వానికి మీ కీలకమైన మద్దతుతో పెద్ద ఎత్తున కేంద్ర నిధులతో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమము చేపడుతారు అనుకొంటే.. మీరు అందుకు విరుద్ధంగా పరిపాలన చేస్తున్నారు. మీ మాటలకు, మీ చేతలకి ఎక్కడ పొంతన లేదు. మీరు ఇచ్చిన హామీలను అమలు చేయండి.. చేతగాక పోతే దిగిపోండి.." అని పోతుల నాగరాజు విమర్శించారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పి నట్లు కనిపిస్తున్నదని, అందుకు కారణం మీ నిర్ణయాలు మీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు చేస్తున్న అరాచకాలు, అక్రమాలు కారణమైతే, ధరల పెంపుతో ప్రజల నడ్డి విరిచడం మరో కారణమని ధ్వజమెత్తారు. ఇప్పటికే విద్యుత్ చార్జీల పైన, స్మార్ట్ మీటర్లు పైన, ఆర్టీసీ చార్జీల పైన, మైనింగ్ పాలసీ పైన, మద్యం మాఫియా పైన, ఇసుక మాఫియా పైన, ఎర్ర చందనం తరలింపు పైన మీ ప్రజా ప్రతినిధులు చేస్తున్న నిర్వాకాలపై పెద్ద ఎత్తున ప్రజల్లో వ్యతిరేక చర్చ నడుస్తుందనని ఆయన ఏకరు పెట్టారు. ఇలాంటి తరుణంలో భూముల రిజిస్ట్రేషన్ ధరలు పెంచి ప్రజలకు ఆర్థిక భారం వేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా ఆగి పోయిందని, మీరు అధికారం లోకి వస్తే పరిశ్రమలు వస్తాయి, భూముల ధరలు పెరుగు తాయి, ప్రతి ప్రాంతమూ అభివృద్ధి జరుగుతుందని ఎన్నో ఆశలు పెట్టుకొన్న ప్రజలకు నిరాశే ఎదురయ్యిందన్నారు. అందుకే మీరు రిజిస్ట్రేషన్ చార్జీల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

# మనం ప్రజా సేవకులం.. ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దాం

## సమస్యల పరిష్కారమే మనందరి అజెండా కావాలి.

## కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పుకోవద్దు .

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి

ప్రజాభూమి,కొత్త చెరువు:



ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాలకులు, అధికారులు కలిసికట్టుగా ప్రజా సేవకులుగా పనిచేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం మనం జవాబుదారీగా పని చేద్దామన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కోసం కార్యాలయం వద్దకు వస్తే వాటి పరిష్కారానికి తగిన మార్గం చూపాలే కానీ అదేపనిగా కార్యాలయం చుట్టూ ప్రజలను తిప్పుకోవద్దని సూచించారు. ముఖ్యంగా జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న కొత్తచెరువు ప్రధాన పట్టణంగా మారింది. కొత్తచెరువు పట్టణంలో ప్రధాన సమస్యలైన డ్రైనేజీ సిసి రోడ్లు వీధిలైట్లు త్రాగునీరు ఇండ్ల స్థలాలు విద్యుత్ సమస్య ఎక్కువగా ఉన్నాయి. వీటి పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు ముఖ్యంగా కొత్తచెరువు ప్రజల రాక పోకలకు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం అసౌకర్యంగా ఉందని తెలిపారు వీటి స్థానంలో రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణం కోసం కేంద్ర రైల్వే సహాయం మంత్రి సోమన్నని స్వయంగా ఈ ప్రాంతానికి పిలిపించి ప్రజల సమస్యను విన్నవించామన్నారు .అతి త్వరలో వాటి పరిష్కారానికి తగిన నివేదికలు వెంటనే ఇవ్వాలని సంబంధిత రైల్వే అధికారులకు మంత్రి సోమన్న ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రజలకు వెల్లడించారు.

కొత్తచెరువు ప్రధాన పట్టణం కావడం వల్ల ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని, వీటికి పరిష్కారం చూపాలని స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకి విన్నవించారు.

కొత్తచెరువు పట్టణ మీదుగా రెండు జాతీయ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం టెండర్లు పిలిచిందని గుర్తు చేశారు తాడిపత్రి బత్తలపల్లి ధర్మవరం కొత్తచెరువు మీదుగా జగరాజుల పల్లి వద్ద జాతీయ రహదారికి అనుసంధానం కానుంది. అలాగే పావుగడ మడకశిర పెనుగొండ కొత్తచెరువు బుక్కపట్నం జాతీయ రహదారిలోకి మరో మార్గం అనుసంధానం కానుందని తెలిపారు. దీనివల్ల రోడ్ల విస్తరణతో పాటు ఈ ప్రాంతంలో ఫ్లై ఓవర్ వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయని తెలిపారు. అక్రమ నిర్మాణాలు తొలగిస్తాం... కొత్తచెరువు పట్టణంలో ప్రధాన రోడ్లపై విస్తరించిన అక్రమ కట్టడాలతో పాటు పలు కాలనీ వీధుల్లో డ్రైనేజీలను ఆక్రమించిన వాటిని తక్షణం తొలగించాలని రెవెన్యూ, పోలీస్ సహకారంతో పంచాయతీ అధికారులు తొలగించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. సాగు భూమిని లాక్కున్నారు ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించాలని ఎమ్మెల్యేని కోరిన రైతులు(నాగేంద్ర ప్రసాద్, నవీన్ )ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న మా భూమినికొత్తచెరువు పట్టణంలో జగనన్న కాలనీ పేరుతో పేదల ఇళ్ల నిర్మాణం కోసం గత ప్రభుత్వం హయాంలో 14 ఎకరాలు తీసుకొని పరిహారం లేదా భూమిని ఇస్తామని తీసుకున్నారు. అయితే వైసిపి అధికారంలో ఉన్న ఐదేళ్లు చిల్లిగవ్వ కూడా ఇవ్వకుండా రైతులను అనేక రకాలుగా వేధించారని ఈ కూటమి ప్రభుత్వంలోనైనా మా భూమి మాకు ఇప్పించాలని లేదా ప్రభుత్వం నుంచి తగిన పరిహారం మంజూరయ్యేలా న్యాయం చేయాలని రైతులు నాగేంద్రప్రసాద్ నవీన్ లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి విన్నవిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.

బాధిత రైతుల నుంచి తీసుకున్న భూమికి ఎంత పరిహారం రావాల్సి ఉంది. ఎందుకు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారో తగిన వివరాలు తనకు ఇవ్వాలని ఎమ్మెల్యే మండల రెవిన్యూ అధికారులను కోరారు. తక్షణం ఆ రైతులకు భూమి లేదా ప్రభుత్వం నుంచి తగిన పరిహారం అందే విధంగా చూడాలని మండల రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. విద్యుత్ లో వోల్టేజ్ తో మోటర్లు కాలిపోతున్నాయి...పలువురు రైతులు (లక్ష్మీనారాయణ రెడ్డి, సుబ్రమణ్యం,జయరాం) వెల్లడి

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, మండలంలో కేశాపురం , మైలసముద్రం ఇరగంపల్లి ,ఇండ్ల వెంకటం పల్లి ,కొత్తచెరువు , బండ్లపల్లి ,బైరాపురం ప్రాంతాల్లో ఎక్కువగా వోల్టేజీ సమస్య పరిష్కారానికి విద్యుత్ అధికారులు తక్షణ నివారణ చర్యలు తీసుకోవాలని విద్యుత్ వెంకటేష్ ను ఆదేశించారు. కేశపురం గ్రామంలో ఉన్న సబ్ స్టేషన్ నుంచి ఇతర మండలాల్లోని గ్రామాల రైతులకు విద్యుత్ సరఫరా కావడం వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని రైతు లక్ష్మీనారాయణ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. తక్షణం వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ డీఈ శివరాం ఏ ఈ వెంకటేష్ నాయక్ కు ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే ప్రజలు విద్యుత్ సమస్యతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎక్కువ ఫిర్యాదులు కూడా కరెంట్ సమస్యలపైనే ప్రజల నుంచి వస్తున్నాయని ఎమ్మెల్యే ప్రస్తావించారు. మండల ఏఈ వెంకటేష్ నాయక్ పనితీరు సక్రమంగా లేదని తీరు మార్చుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హెచ్చరించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యేగా తన అనేకసార్లు విద్యుత్ సమస్యల పై ప్రస్తావిస్తే ఇంతవరకు వాటి పరిష్కారం చూపలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం విద్యుత్ అధికారులు తమ ప్రవర్తన మార్చుకుని ప్రజల కోసం పనిచేయాలని లేదంటే, ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లాలని సూచించారు.

### దోబీ ఘాట్ రజకులకు కాలనీ ఏర్పాటు చేయండి(సుబ్బారాయుడు)

### స్మశాన వాటిక ఏర్పాటు చేయండి: (శివప్రసాద్ )

ఎమ్మెల్యే: రజకుల కు తక్షణం దోబీ ఘాట్ ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదన పంపాలని మండలం ఆదేశించారు అదేవిధంగా ఇంటి పట్టాలు లేని వారు ,ఇల్లు లేని ఏ వర్గానికి చెందినవారైన పేదలు ఉంటే ఆయా సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా కొత్తచెరువు పట్టణంలో అత్యంత ప్రధాన సమస్య స్మశాన వాటికకు కొండకింద ఉన్న స్థలాన్ని తక్షణం పరిశీలించి స్మశాన వాటికకు అవసరమైన భూమిని అప్పగించాలని మండల రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రెడ్డి ఆదేశించారు. కొత్తచెరువు ఎల్ 1,ఎల్ 2 కాలనీలో వీధిలైట్లు , ఈ కాలనీతోపాటు విజయనగర కాలనీలో త్రాగునీటి సమస్య రైల్వే సమస్య తీర్చండి.(మహిళలు సవీరా, పద్మ,నాగలక్ష్మి , కాలనీ వాసి కుళ్ళయప్ప ,

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి: కొత్తచెరువు పట్టణంలోని %ూ2బి ూ%2 కాలనీలో తో పాటు విజయనగరం కాలనీ మస్తానమ్మ కాలనీ రాముని గుడి, మసీదు తదితర ప్రాంతాల్లో రోడ్లు , వీధిలైట్లు,డ్రైనేజీ ,త్రాగునీటి పరిష్కారానికి తక్షణం చొరవ చూపాలని పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డిని ఆదేశించారు. అదేవిధంగా విధి స్తంభాలు లేని చోట సత్వరం స్తంభాలు ఏర్పాటు చేసిన వెంటనే వీధిలైట్లు కల్పిస్తామని ఆయన అన్నారు.

### నాకు చెయ్యి లేదు..నా భర్త పక్షవాతం తో మంచానపడ్డారు. (మహిళా నాగరత్న)

ఎమ్మెల్యే: నాగరత్నమ్మ కు తక్షణం కొత్త పెన్షన్ వచ్చే విధంగా చూడాలని అదేవిధంగా భర్తకు పక్షవాతం ఉన్నందున పింఛను మంజూరయ్యేలా చూడాలని స్థానిక సచివాలయ సెక్రటరీకి ఎమ్మెల్యే సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో లక్షలాది రూపాయలు వెచ్చించి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు ప్రభుత్వం నుంచి అందే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి డబ్బులు అదేవిధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నుంచి తగిన నిధులు తీసుకొచ్చి దశలవారీగా పరిష్కారానికి చొరవ చూపుతానని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు.

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, కొత్తచెరువు ప్రధాన పట్టణం లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు మాసాల్లోనే కోటి 18 లక్షలతో సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. అదేవిధంగా మండలంలో రూ.3 కోట్ల 18 లక్షలతో గ్రామాల్లో రోడ్లు నిర్మాణం చేపట్టామని తెలిపారు. అంతేకాకుండా మండలంలో 69 లక్షలతో గోకులం మీని షెడ్లు నిర్మాణం చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. కొత్తచెరువు బుక్కపట్నం పుట్టపర్తి మూడు మండలాలకు సుమారు 120 గ్రామాలకు తాను 2014 నుంచి 2019 వరకు మంత్రిగా ఉన్నప్పుడు త్రాగినీటి పరిష్కారానికి 140 కోట్ల పైగా నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. కొత్తచెరువు పట్టణంతోపాటు మండలంలో త్రాగునీరు విద్యుత్ సమస్య రోడ్లు డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు వచ్చేరు పట్టణంలో అక్రమ నిర్మాణాలు తక్షణం తొలగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రజలకు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాధ, పట్టణ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు మండల టిడిపి కన్వీనర్ రామకృష్ణ టిడిపి సీనియర్ నాయకులు సాలెక్క గారి శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి లక్ష్మీనారాయణ, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, జన సేన పూల శివ ,బిజెపి దివ్య తేజ ,శేషాద్రి నాయుడు, టీడీపీ మహిళా నాయకురాలు రాధమ్మ, గ్రామవార్డు సభ్యులు కవిత, కొత్త చెరువు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇందిరా , మండల ఇన్చార్జి తాహసిల్దార్ బాలాంజనేయులు, ఎంపీడీవో నటరాజ్ ,వైద్యాధికారి అశ్వర్థ కుమార్, ఎంఈఓ రెడ్డప్ప , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఓబులేసు ,పంచాయతీరాజ్ ఏఈ నాగరాజు, ట్రాన్స్ కో ఏఈ వెంకటేష్ నాయక్ ,హౌసింగ్ ఏఈ సుమన్ నాయక్ పంచాయితీ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ అధికారి నటరాజ్, మత్స్యశాఖ అసిస్టెంట్ సెక్రటరీ మురళి ,సచివాలయ ఉద్యోగులు సిబ్బంది కొత్త చెరువు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కు చిరుసత్కారం

ప్రజాభూమి, అనంతపురము

స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళవారం ఏపీజెఏసి అమరావతి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. కు చిరు సత్కారం చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం - 2025 సందర్భంగా 25-01-2025వ తేదీన జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవంలో అనంతపురము జిల్లాలో 2024 సాధారణ ఎన్నికల్లో ఉత్తమ ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్, ఏపీజెఏసి అమరావతి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపి చిరుసత్కారం చేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోలీస్ డిపార్ట్మెంట్ వారి 2025 ఆంగ్ల సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీజెఏసి అమరావతి చైర్మన్ ఆర్.ఎన్.దివాకర్



రావు, మహిళా విభాగం ఏపీజెఏసి అమరావతి చైర్ పర్సన్ బి. సురేఖ రావు, అసోసియేట్ చైర్మన్ బి.మల్ల రాయుడు, ట్రెజరర్ సంతోష్ గౌడ్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ టి. పెద్దయ్య, ఆర్గనైజషన్ సెక్రెటరీ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ తోట చెన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677